RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా నిజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:64 SATURDAY,AUGUST 1,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :64 శనివారం, ఆగస్టు 1, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



## టామ్‌కాం సేవలను మరింతగా బలోపేతం చేయాలి

### విదేశీ ఉద్యోగాల కోసం ఒప్పందాలు..

### విదేశాలకు వెళ్లే కార్మికుల పూర్తి వివరాలు నమోదు చేయాలి..

### స్కాలర్‌షిప్‌లపై అధ్యయనం చేయాలి..

తెలంగాణ పత్రిక: తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ టామ్ కాం సేవలను మరింతగా బలో పేతం చేయాలని రాష్ట్ర ముఖ్యమ ంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు టామ్‌కా ంకు కొత్త బాధ్య తలు అప్పగిస్తు న్నట్లు ప్రక టించారు. పాస్‌పోర్టు నుంచి ఉద్యోగం వరకు సేవలు అందజేయాలని సూచించా రు. విదేశీ ఉద్యోగాల కోసం టామ్‌కా ం-- మ్యాన్‌పవర్ కంపెనీలతో ఒప్పందాలు మిగతా2లో

## అందుబాటులోకి ఫ్యామిలీ సర్టిఫికెట్ సేవ..




తెలంగాణ పత్రిక : తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం కొత్త సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. రాష్ట్రంలో ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీ ప్రక్రియ ప్రారంభమైం దని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమా ర్క వెల్లడించారు. ఇకపై కుటుంబ సభ్యుల సమాచారం.. వారి పూర్తి వివరాలతో కూడిన ఫ్యామిలీ ధ్రువపత్రాలను తహశీల్దార్ కార్యాల యాలు, మీ సేవా కేంద్రాల ద్వారా పొందవచ్చని తెలిపారు. కుటుంబ వివరాలను అధికారికంగా ధ్రువీకరిం చుకునేందుకు ఈ సర్టిఫికెట్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొ న్నారు. ప్రజలు తమ కుటుంబ సమాచారానికి సంబంధించి అవసరమైన సందర్భాల్లో ఈ ధ్రువపత్రాన్ని మిగతా2లో

## రాష్ట్రానికి డీఏపీ ఎరువుల సరఫరా పెంచండి

### కేంద్రానికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి


హైదరాబాద్, జులై 31: రాష్ట్రానికి డీఏపీ ఎరువుల సరఫరాను పెంచాలని కేంద్రానికి తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఖరీఫ్‌లో రైతులకు డీఏపీ ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన్ని మంత్రి తుమ్మల కోరారు. ఈ మేరకు శుక్రవారం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మిగతా2లో



## ఆగస్టు చివరలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు శ్రీకారం



తెలంగాణ పత్రిక: ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు ఆగస్టు చివరి వారంలో శ్రీకారం చుడతామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. క్యూర్ లో ఇంది రమ్మ టవర్స్ టెండర్ ప్రక్రియ ప్రారంభం చేస్తామ న్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి విడతలో 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. మరో 4 నియోజక వర్గాల్లో స్థలాల గుర్తింపు పూర్తయిందని మిగతా2లో




### EPFO మీ పీఎఫ్ డబ్బులు అసలు ఎక్కడికి వెళ్తాయి..? ఎక్కడెక్కడ పెట్టుబడులు పెడుతున్నారో తెలుసా..?

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఈపీఎఫ్ఓకు సంబంధించి చాలామందిలో అనేక సందేహాలు ఉంటాయి. ప్రతీ నెలా జమ అయ్యే సొమ్ము ఎక్కడికి వెళ్తుంది అనే విషయం చాలామందికి


## రైతులకు అదిరిపోయే శుభవార్త

### ఈ పంటలు వేస్తే 75 శాతం సబ్సిడీతో విత్తనాలు!

తెలంగాణ పత్రిక ప్రతినిధి: రాష్ట్రంలోని రైతున్నలకు తెలంగాణ సర్కార్ కీలక సూచనలు చేసింది. ఎల్‌నీనో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు తగ్గిపోయాయని.. ఈ క్రమంలో రైతులు ప్రత్యమ్నాయ పంటల సాగు చేయాలని సూచించింది. ప్రత్యామ్నా య పంటలు పండించే రైతులకు 75 శాతం సబ్సిడీతో విత్తనాలు అందిస్తామని తెలిపింది. రాష్ట్రంలో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు మిగతా2లో



### మీ అకౌంట్ నుంచి ఒక్క రూపాయి కట్ అయినా ఫిర్యాదు చేయొచ్చు..





మీ అకౌంట్ నుంచి తప్పుగా ఒక్క రూపాయి కట్ అయినా మీరు ఆర్బీఐ ఫిర్యాదు చేయవచ్చు. ఈ మేరకు అంబుడ్స్‌మెన్ స్కీమ్‌ను ఆర్బీఐ తీసుకొచ్చింది. తొలుత బ్యాంకును సంప్రదించాలి.

## విదేశీ విద్యార్థులకు బిగ్ షాక్..

11

### చదువు పూర్తయ్యాక అమెరికాలో ఉద్యోగం చేయాలంటే లక్ష డాలర్ల ఫీజు?





### జెన్ జీ, ఇంజనీరింగ్ విద్యార్థులను అవమానిస్తారా?

- ఉపాధ్యాయుల సమావేశంలో విద్యార్థులను రేవంత్ అవమానించారన్న కిషన్ రెడ్డి
- విద్యార్థులను క్రిమినల్స్‌తో పోల్చడం సరికాదని వ్యాఖ్య
- విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని హితవు

2

## పోరాటాలను అక్రమ కేసులు ఆపలేవు



ఫార్ములా-ఈ రేసు కేసుకు సంబంధించి కోర్టు విచారణకు హాజరైన కేటీఆర్

తదుపరి విచారణకు ఆగస్టు 25కి వాయిదా వేసిన కోర్టు

తెలంగాణ పత్రిక : "ప్రజల తరపున మేం చేసే పోరాటా లను ఇటువంటి తప్పుడు కేసులు ఎంతమాత్రం ఆపలేవు.. అంతిమంగా సత్యమే గెలుస్తుంది" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఫార్ములా-ఈ రేసు వ్యవహారానికి సంబంధించిన కేసు విచారణలో భాగంగా నాంపల్లి కోర్టుకు హాజరైన సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. 2లో

## అక్రమ సంబంధాలపై పోలీసులకు సజ్జనార్ హెచ్చరిక



-పోలీసులు హద్దులు దాటితే ఉక్కుపాదం మోపుతామన్న సజ్జనార్

-ట్రైనీ ఐపీఎస్ కృష్ణారెడ్డిపై విచారణ కొనసాగుతుందని వెల్లడి

-ఏ స్థాయి అధికారి అయినా తప్పు చేసినట్టు తేలితే చర్యలు తప్పవని హెచ్చరిక

## హైడ్రా నుంచి రంగనాథ్‌ను వెంటనే బదిలీ చేయండి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# టామ్‌కాం సేవలను మరింతగా బలోపేతం చేయాలి

విదేశీ ఉద్యోగాల కోసం టామ్‌కాం -- మ్యాన్‌పవర్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిపారు. శుక్రవారం మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో ఉపాధి, నైపుణ్యాలపై శక్తి శాఖ అధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు అంశాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షకు కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**విదేశాలకు వెళ్లే కార్మికుల పూర్తి వివరాలు నమోదు చేయాలి..**

విదేశాలకు వెళ్లే కార్మికుల పూర్తి వివరాలను నమోదు చేయాలని సీఎం మార్గనిర్దేశం చేశారు. టామ్‌కాంకు మాజీ ఐఎఫ్ఎస్ అధికారిని సీఈవోగా నియమిస్తామని అన్నారు. డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జర్మన్, జపనీస్, కొరియన్ సహా విదేశీ భాషలకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

**స్కాలర్‌షిప్‌లపై అధ్యయనం చేయాలి..**

బ్లూ కాలర్ ఉద్యోగ శిక్షణార్థులకు స్కాలర్‌షిప్‌లపై అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఇంజినీరింగ్, ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఏటీసీల్లో ఈవీ సర్వీసింగ్, డ్రోన్ టెక్నాలజీ కోర్సులు ప్రవేశపెడతామని చెప్పుకొచ్చారు. నర్సుల గ్లోబల్ డిమాండ్‌కు అనుగుణంగా కొత్త నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# అందుబాటులోకి ఫ్యామిలీ సర్టిఫికెట్ సేవ

తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం కొత్త సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. రాష్ట్రంలో ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీ ప్రక్రియ ప్రారంభమైందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇకపై కుటుంబ సభ్యుల సమాచారం.. వారి పూర్తి వివరాలతో కూడిన ఫ్యామిలీ ధ్రువపత్రాలను తహశీల్దార్ కార్యాలయాలు, మీ సేవా కేంద్రాల ద్వారా పొందవచ్చని తెలిపారు. కుటుంబ వివరాలను అధికారికంగా ధ్రువీకరించుకునేందుకు ఈ సర్టిఫికెట్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ కుటుంబ సమాచారానికి సంబంధించి అవసరమైన సందర్భాల్లో ఈ ధ్రువపత్రాన్ని వినియోగించుకోవచ్చని చెప్పారు. ఫ్యామిలీ సర్టిఫికెట్ అన్ని చోట్ల చెల్లుబాటు అవుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు, వివిధ అధికారిక అవసరాలు, కుటుంబ వివరాలను సమర్పించాల్సిన సందర్భాల్లో ఈ ధ్రువపత్రం కీలకంగా మారనుందని తెలిపారు. ఇప్పటివరకు కుటుంబ వివరాల ధ్రువీకరణ కోసం ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించడంతో పాటు, ప్రజలకు సులభంగా సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రక్రియను ప్రారంభించినట్లు వెల్లడించారు. తహశీల్దార్ కార్యాలయాలు, మీ సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న ఈ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

# అక్రమ సంబంధాలపై పోలీసులకు సజ్జనార్ హెచ్చరిక

పోలీస్ శాఖ అంతర్గత క్రమశిక్షణ, పోలీస్ ప్రతిష్ఠ విషయంలో హైదరాబాద్ సీపీ సజ్జనార్ కఠిన వ్యాఖ్యలు చేశారు. ఓల్డ్ సిటీలోని సింహవాహిని మహంకాళి అమ్మవారి శిఖర పూజలో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇటీవల చోటుచేసుకున్న వరుస వివాదాలపై స్పందిస్తూ, విధి నిర్వహణలో గానీ, వ్యక్తిగత ప్రవర్తనలో గానీ హద్దులు దాటే అధికారులపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు. ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిపై వచ్చిన ఆరోపణల కేసు విచారణ పూర్తిగా నిష్పాక్షికంగా కొనసాగుతుందని, ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గేది లేదని సజ్జనార్ తెలిపారు. ఏ స్థాయి అధికారి అయినా అక్రమ సంబంధాలు, వేధింపులకు పాల్పడినట్లు తేలితే డిపార్ట్‌మెంట్ తరపున కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే జూబ్లీహిల్స్, మలక్‌పేట్, దోమలగూడ ఠాణాల పరిధిలోని ఘటనలు, ట్రైనీ ఐపీఎస్ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను సస్పెండ్ చేశామని గుర్తుచేశారు. ఎస్బీ (స్పెషల్ బ్రాంచ్) ద్వారా నిఘా ఉంచి, వివాదాస్పద పోలీసుల వివరాలు సేకరిస్తున్నామని సజ్జనార్ తెలిపారు. పోలీస్ శ్రేణులు తమ ప్రాముఖ్యతను గుర్తుంచుకోవాలని, యూనిఫాం చాటున అనాలోచిత చర్యలకు పాల్పడితే సహించేది లేదన్నారు. బాధితులకు న్యాయం అందించడమే పోలీస్ వ్యవస్థ ప్రాథమిక కర్తవ్యమని, కొందరు వ్యక్తుల వల్ల మొత్తం శాఖకు మచ్చ రాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# పోరాటాలను అక్రమ కేసులు ఆపలేవు

"ప్రజల తరపున మేం చేసే పోరాటాలను ఇటువంటి తప్పుడు కేసులు ఎంతమాత్రం ఆపలేవు.. అంతిమంగా సత్యమే గెలుస్తుంది" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఫార్ములా–ఈ రేసు వ్యవహారానికి సంబంధించిన కేసు విచారణలో భాగంగా నాంపల్లి కోర్టుకు హాజరైన సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఉదయం కోకాపేటలోని తన నివాసం నుంచి నేరుగా నాంపల్లి కోర్టుకు కేటీఆర్ చేరుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తనపై కుట్రపూరితంగా అక్రమ కేసు బనాయించిందని ఆయన మండిపడ్డారు. మరోవైపు, తదుపరి విచారణకు కోర్టు ఆగస్టు 25కి వాయిదా వేసింది. కోర్టు ప్రక్రియ ముగిసిన అనంతరం, అకాల మరణం చెందిన పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొనేందుకు ఆయన నర్సంపేటకు బయలుదేరారు. కేసు నేపథ్యం: యూకేకు చెందిన 'ఫార్ములా–ఈ ఆర్గనైజేషన్'కు నిబంధనలకు విరుద్ధంగా రూ. 55 కోట్లు మళ్లించారనే అభియోగంపై ఏసీబీ ఈ కేసు నమోదు చేసింది. సుదీర్ఘ దర్యాప్తు అనంతరం ఏసీబీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను కోర్టు పరిగణనలోకి తీసుకోవడంతో, నిందితులుగా ఉన్న కేటీఆర్‌తో పాటు మాజీ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ అధికారి బీఎల్ఎన్ రెడ్డి తదితరులు న్యాయస్థానానికి హాజరయ్యారు.

## జెన్ జీ, ఇంజనీరింగ్ విద్యార్థులను అవమానిస్తారా?

ఇటీవల ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులపై చేసిన వ్యాఖ్యలను కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇంజనీరింగ్ విద్యార్థులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవమానించారని మండిపడ్డారు. ఇది సరైన పద్ధతి కాదని... యువతను 'క్రిమినల్ వేస్ట్' అని సంబోధించడం అత్యంత బాధాకరమని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారనే అక్కసుతోనే రేవంత్ రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలకు దిగారని ఆయన ఆరోపించారు. దేశ నిర్మాణంలో ఇంజనీర్లు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని కిషన్ రెడ్డి చెప్పారు. విద్యార్థులను క్రిమినల్స్‌తో పోల్చడం సిగ్గుచేటని మండిపడ్డారు. జెన్ జీ ఆకాంక్షలకు, భావాలకు వ్యతిరేకంగా పాలకులు వెళ్లడం సరికాదని హితవు పలికారు. రేవంత్ రెడ్డి విద్యార్థులపై నిందలు వేయడం మాని, రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు అవసరమైన విద్యా సంస్కరణలపై దృష్టి పెట్టాలని సూచించారు.

# రాష్ట్రానికి డీఏపీ ఎరువుల సరఫరా పెంచండి

రాష్ట్రానికి డీఏపీ ఎరువుల సరఫరాను పెంచాలని కేంద్రానికి తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఖరీఫ్‌లో రైతులకు డీఏపీ ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన్ని మంత్రి తుమ్మల కోరారు. ఈ మేరకు శుక్రవారం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాకు ఆయన లేఖ రాశారు. ఆగస్టుకు 50 వేల మెట్రిక్ టన్నుల డీఏపీ కేటాయించాలని కేంద్రాన్ని ఆయన డిమాండ్ చేశారు. సెప్టెంబర్‌లో మరో 50 వేల మెట్రిక్ టన్నులు కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో 50 శాతం వరి నాట్లు పూర్తయ్యాయని ఆ లేఖలో మంత్రి తుమ్మల వివరించారు. డీఏపీ ఎరువుల డిమాండ్ భారీగా పెరుగుతోందని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 20 వేల మెట్రిక్ టన్నుల డీఏపీ నిల్వ మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెరగడంతో డీఏపీ ఎరువుల వైపు రైతులు మొగ్గు చూపుతున్నారని చెప్పారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా సహకరించాలని కేంద్రానికి ఈ సందర్భంగా మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.

## ఆగస్టు చివరలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు శ్రీకారం

ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు ఆగస్టు చివరి వారంలో శ్రీకారం చుడతామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. క్యూర్ లో ఇందిరమ్మ టవర్స్ టెండర్ ప్రక్రియ ప్రారంభం చేస్తామన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి విడతలో 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. మరో 4 నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు పూర్తయిందని చెప్పారు. లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఆగస్టు 10వ తేదీ తర్వాత ఈ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదన్నారు. ఆధార్‌తో పాటు ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ పాస్‌బుక్ కూడా చెల్లుబాటు అవుతుందని వివరించారు. ఇల్లు రాకపోతే రూ.10 వేల ఈఎండీ 100 శాతం రీఫండ్ చేస్తామని స్పష్టం చేశారు. ఖ్రూ× లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లిస్తే అదే ఖాతాకు నగదు రీఫండ్ చేస్తామని చెప్పారు. ఒక్కో ఫ్లాట్ మార్కెట్ విలువ రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉందని వివరించారు. లబ్ధిదారుల పేరుపై 20 నుంచి 22 గజాల అన్‌డివైడెడ్ షేర్ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలోనూ ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. పేదలకు అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో గౌరవప్రదమైన నివాసం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి తెలిపారు.

# హైడ్రా నుంచి రంగనాథ్‌ను వెంటనే బదిలీ చేయండి

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు ఇటీవల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం తెలిసిందే. న్యాయస్థానం ఆదేశాలను ఉల్లంఘించినందుకు గాను, ఆయన్ను తక్షణమే ఆ పదవి నుంచి బదిలీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. తాజాగా, రంగనాథ్ స్థానంలో మరొక అధికారిని నియమించాలని నేడు ఉత్తర్వులు జారీ చేసింది. లోతుకుంట భూముల వ్యవహారంలో హైడ్రాకు, శాంత శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి మధ్య కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఈ కేసులో గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రంగనాథ్ స్పష్టంగా ఉల్లంఘించారని న్యాయస్థానం తన తీర్పులో పేర్కొంది. వివాదాస్పద స్థలంలోకి యంత్రాలు, సిబ్బందితో ప్రవేశించడం పూర్తిగా చట్టవిరుద్ధమని తేల్చిచెప్పింది. ఇదే కేసులో రంగనాథ్ కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని గతంలోనే హైకోర్టు అభిప్రాయపడిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. టాటా మోహన్ రావు కేసులో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పును ఉటంకిస్తూ, దేశంలో చట్టబద్ధమైన పాలన మాత్రమే కొనసాగాలని స్పష్టం చేసింది. వ్యక్తుల ఆధిపత్యం పెరగడం ప్రజాస్వామ్యానికి 'మరణశాసనం' వంటిదని హైకోర్టు ఘాటుగా హెచ్చరించింది.

# EPFO మీ పీఎఫ్ డబ్బులు అసలు ఎక్కడికి వెళ్తాయి..?
## ఎక్కడెక్కడ పెట్టుబడులు పెడుతున్నారో తెలుసా..?

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఈపీఎఫ్ఓకు సంబంధించి చాలామందిలో అనేక సందేహాలు ఉంటాయి. ప్రతీ నెలా జమ అయ్యే సొమ్ము ఎక్కడికి వెళ్తుంది అనే విషయం చాలామందికి తెలియదు. తెలుసుకునే ప్రయత్నం కూడా ఎవరూ చేయరు. అయితే ఈపీఎఫ్ఓ సంస్థ ఈ డబ్బులను వివిధ చోట్ల పెట్టుబడులు పెడుతుంది. దేశంలోని ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల్లో చాలామందికి పీఎఫ్ అకౌంట్ అనేది ఉంటుంది. మన శాలరీ అకౌంట్ నుంచి కొంత మొత్తం యాజమాన్యం కట్ చేసి ఈ పీఎఫ్ అకౌంట్లో జమ చేస్తోంది. అలాగే యాజమాన్యం కూడా సరిసమానమైన వాటా అందిస్తుంది. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఈ ఫండ్‌ను నిర్వహిస్తూ ఉంటుంది. అయితే పీఎఫ్ అకౌంట్లలో జమ అయ్యే నగదు ఏమవుతుంది..? వీటిని ఎక్కడ పెట్టుబడి పెడతారు? అనే డౌట్ చాలామందిలో ఉంటుంది. దీనికి సమాధానాలు ఇప్పుడు చూద్దాం.పీఎఫ్ ఫండ్‌ను వివిధ చోట్ల ఈపీఎఫ్ఓ పెట్టుబడి పెడుతుంది. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా తాజా డేటా ప్రకారం పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసెస్ కింద నిర్వహించబడుతున్న ఆస్తులలో 85 శాతం జ్రూఖీ, ఇతర ప్రావిడెంట్ ఫండ్‌లకు చెందినవేనని తేలింది. పీఎంఎస్ ఖాతాల్లో రూ. 36.72 లక్షల కోట్ల విలువైన ఆస్తులు ఉండగా.. ఇందులో రూ. 31.04 లక్షల కోట్లు ఈపీఎఫ్ఓ, ఇతర ప్రావిడెంట్ ఫండ్లకు సంబంధించినవి ఉన్నాయి. సెబీ జూన్ 2026 డేటా ప్రకారం ఈ విషయం వెల్లడైంది. ౹ామీ పరిశ్రమ నిర్వహించే ఆస్తులలో 80 శాతం కంటే ఎక్కువ ఈపీఎఫ్ఓ నిధుల నుండే వస్తున్నాయి. పీఎంఎస్ కేవలం సంపన్నుల మాత్రమే పెట్టుబడి పెట్టే సాధనంగా పాపులర్ అయింది. అయితే పదవీ విరమణ ఫండ్‌లు కూడా ఇందులో ఇప్పుడు పెట్టుబడి పెడుతున్నాయి. పీఎంఎస్‌లో అధిక రాబడుల కంటే స్థిరమైన ఆదాయం లభిస్తుంది. దీంతో ఈపీఎఫ్ఓ ఇందులో పెట్టుబడి పెడుతుందని నిపుణులు చెబుతున్నారు. ౹ామీ కింద పెట్టుబడులను నిర్వహించడానికి SEBIలో నమోదైన పోర్ట్‌ఫోలియో మేనేజర్లను ఈపీఎఫ్ఓ నియమించుకుంది. అయితే పెట్టుబడి వ్యూహం సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు, పెట్టుబడి కమిటీల పర్యవేక్షణలోనే జరుగుతూ ఉంటుంది. పోర్ట్‌ఫోలియో మేనేజర్లు కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ నిర్దేశించిన పెట్టుబడి మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. జ్రూఖీ ??నిధులను ప్రభుత్వ సెక్యూరిటీలు, రాష్ట్ర అభివృద్ధి రుణాలు, కార్పొరేట్ బాండ్లు, ఇతర రుణ సాధనాలలో పెట్టుబడి పెడతున్నారు. ఈక్విటీలలో 15 శాతం మాత్రమే పెట్టుబడులు పెడుతున్నారు. ఇండెక్స్ జుఖీల ద్వారా వీటిని ఇన్వెస్ట్ చేస్తున్నారు. జ్రూఖీ పెట్టుబడి వ్యూహం రాబడులను గరిష్ఠం చేయడం కంటే పదవీ విరమణ పొదుపును పరిరక్షించడంపైనే దృష్టి పెట్టింది. ఈ విధానం పదవీ విరమణ నిధికి పని చేసినప్పటికీ.. దీర్ఘకాలిక సంపద సృష్టిని కోరుకునే యువ పెట్టుబడిదారులకు, వారి ఆర్థిక లక్ష్యాలు, రిస్క్ తీసుకునే సామర్థ్యాన్ని బట్టి ఈక్విటీలకు అదనపు కేటాయింపులు అవసరమని సూచిస్తున్నారు.

# రైతులకు అదిరిపోయే శుభవార్త..
# ఈ పంటలు వేస్తే 75 శాతం సబ్సిడీతో విత్తనాలు!

రాష్ట్రంలోని రైతన్నలకు తెలంగాణ సర్కార్ కీలక సూచనలు చేసింది. ఎల్‌నీనో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు తగ్గిపోయాయని.. ఈ క్రమంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు చేయాలని సూచించింది. ప్రత్యామ్నాయ పంటలు పండించే రైతులకు 75 శాతం సబ్సిడీతో విత్తనాలు అందిస్తామని తెలిపింది. రాష్ట్రంలో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు వ్యవసాయ శాఖతో కలిసి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు సీఎం రేవంత్ రెడ్డి. ఇందుకు అవసరమైన విత్తనాలను సబ్సిడీపై అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనాన్ని అందించేందుకు కొత్తగా నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ కిచెన్ పరిసర ప్రాంతాల్లో ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. ఆర్గానిక్ పద్ధతిలో కూరగాయలు, ఇతర పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు పండించిన పంటలను నేరుగా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ నుంచి ఎక్స్టెన్షన్ అధికారులను నియమించి, సంబంధిత విభాగాల్లో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గురువారం ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి ఎల్ నినో పరిస్థితుల ప్రభావంపై నిపుణుల కమిటీ నివేదికను సమర్పించారు. నివేదికలో కమిటీ ప్రభుత్వానికి పలు కీలక సూచనలు చేసినట్టు పేర్కొన్నారు. తెలంగాణలో ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల ప్రభావం, అత్యవసర కార్యాచరణ ప్రణాళికపై నివేదికలో ప్రస్తావించారు. రాష్ట్రంలో తగినంత వర్షపాతం నమోదు కాకపోవడంతో వ్యవసాయంపై తీవ్ర ప్రభావం పడిందని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. గ్రామాలవారీగా అత్యవసర ప్రణాళికలు రూపొందించి పప్పు ధాన్యాలు, నూనె గింజలు, చిరు ధాన్యాలు, కూరగాయల పంటలను ప్రోత్సహించాలని తెలిపారు. 75శాతం సబ్సిడీతో ఈ పంటలకు సంబంధించిన విత్తనాలను అందించాలని, ప్రత్యామ్నాయ పంటలకు కొత్త రుణాలు మంజూరు చేయాలని కమిటీ సూచించింది. గత ఏడాది ఈ సీజన్ లో 79.49 లక్షల ఎకరాలు సాగవగా, ఈ ఏడాది 74.56 లక్షల ఎకరాలు మాత్రమే సాగయ్యాయని పేర్కొన్నారు. పత్తి పంట 45 లక్షల ఎకరాలు, సోయాబీన్ 3.62 లక్షల ఎకరాలు, వరి 14.92 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ప్రధాన పంటల సాగు ఉందని నివేదికలో తెలిపారు. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో 75 నుంచి 90శాతం సబ్సిడీ అందించి డ్రిప్, స్ప్రింక్లర్ సాగు పద్ధతులను ప్రోత్సహించాలని సూచించారు. పశుగ్రాస విత్తనాలుపై కూడా సబ్సిడీ అందించి.. పశు గ్రాస సాగును ప్రోత్సహించాలని, సాగునీటి కోసం నిరంతర విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తల ద్వారా రైతులకు సాంకేతిక సూచనలు అందించాలని.. హైదరాబాద్ పరిసర గ్రామాల్లో కూరగాయల సాగును ప్రోత్సహిస్తూ రైతు బజార్లకు రవాణా సౌకర్యం కల్పించాలని నివేదికలో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డైరీ యూనిట్లను స్థాపించేందుకు ఆర్థిక సహాయం అందించాలని, అత్యవసర చర్యల అమలును పర్యవేక్షించేందుకు గ్రామస్థాయి బృందాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి, నిపుణుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంత నిర్మించుకోవాలి

-ఇంకుడు గుంత లేకుంటే కొత్త ఇళ్లకు ఇంటి నంబర్, నల్లా కనెక్షన్ మంజూరు కాదు

-ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో తప్పనిసరిగా సోక్‌పిట్‌లు ఏర్పాటు చేయాలి

-కాలానుగుణ వ్యాధుల నియంత్రణకు పారిశుద్ధ్య చర్యలు పకడ్బందీగా చేపట్టాలి

-ప్రతి వార్డులో నెల రోజుల్లో కనీసం 30 ఇంకుడు గుంతలు నిర్మించాలి

-పట్టణ పరిపాలనపై మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి జూలై 31 ( తెలంగాణ పత్రిక )



వర్షాభావ పరిస్థితుల వల్ల భూగర్భ జలాలు పడిపోతుండటంతో శాశ్వత పరిష్కారం చూపాలనే ఆలోచనతో ఇంటింటా ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించారు. జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ తో కలిసి మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన పట్టణ పరిపాలన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,జల శక్తి జన భాగిదారి కార్యక్రమంలో భాగంగా వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచేందుకు ప్రతి ఇంటిలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని ప్రాంతాల్లో ఇకపై కొత్తగా నిర్మించే ప్రతి ఇంటికి ఇంకుడు గుంత (సోక్‌పిట్) తప్పనిసరిగా ఉండాలని, ఇంకుడు గుంత లేని ఇళ్లకు ఇంటి నంబర్, తాగునీటి నల్లా కనెక్షన్ మంజూరు చేయబోమని స్పష్టం చేశారు. కొత్తగా ఇళ్ల నిర్మాణం చేపట్టే ప్రతి ఒక్కరూ ఈ నిబంధనను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఇప్పటికే నిర్మించబడిన ఇళ్లలో కూడా వీలైనంత మేర ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లోని ప్రతి వార్డు పరిధిలో వచ్చే నెల రోజుల్లో కనీసం 30 ఇంకుడు గుంతలు నిర్మించేలా వార్డు అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో తప్పనిసరిగా సోక్‌పిట్‌లు ఏర్పాటు చేయాలని, వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాలానుగుణ వ్యాధుల నివారణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని, పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మరింత బలోపేతం చేయాలని సూచించారు. రహదారులపై ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు. తాగునీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షిస్తూ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందేలా చూడాలని, ప్రజారోగ్యానికి భంగం కలిగించే పరిస్థితులు ఎక్కడా తలెత్తకుండా మున్సిపల్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, రమేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

## మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన సర్పంచ్ బర్ల మధుకర్



కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 31.

కోటగిరి మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ రచ్చగల్లి పాఠశాల నందు కోటగిరి సర్పంచ్ బర్ల మధుకర్ మధ్యాహ్న భోజనాన్ని అకస్మితంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థుల హాజరు శాతంను బట్టి మెనూ ప్రకారం భోజనాన్ని వడ్డించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూచించారు. నిత్యవసర సరుకులు కూరగాయలు తాజాగా ఉండాలన్నారు. వంటగదిని పరిశీలించి గదినీ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గత మూడు నాలుగు రోజుల నుండి భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో పాఠశాల ఆవరణలో నీరు నిలవకుండా జాగ్రత్తలను పాటించాలని సూచించారు. సర్పంచ్ వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి సందీప్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహన్ ఉదయ్ భాస్కర్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## భద్రాద్రి జిల్లాలో గురుకులాల ఆకస్మిక తనిఖీ చేసిన టీఆర్ఎస్ బృందం

-విద్యార్థుల వసతి, భోజన సదుపాయాలను పరిశీలించిన

-కోరం వెంకటేశ్వర్లు (గణేష్ అన్న)

భద్రాద్రి కొత్తగూడెం, జూలై 31 (తెలంగాణ పత్రిక):





భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలలు, వసతి గృహాలను టీఆర్ఎస్ పార్టీ ఆదివాసి రాష్ట్ర సేన నాయకులు కోరం వెంకటేశ్వర్లు (గణేష్ అన్న) ఆధ్వర్యంలోని బృందం ఆకస్మికంగా పరిశీలించింది. పరిశీలనలో భాగంగా విద్యార్థుల వసతి గదులు, మంచాలు, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్లు, భోజనశాల, వడ్డిస్తున్న ఆహారం నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు సక్రమంగా అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరం గణేష్ కోరారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని ఆయన అన్నారు. ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ బృందం సభ్యులు మాట్లాడుతూ, గురుకుల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, భోజన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని, అవసరమైతే మరిన్ని గురుకులాలను కూడా సందర్శించి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

## తానూర్ మొగిలి రహదారిపై గుంతలు

-ఆరు కిలోమీటర్లు నరక యాతన



తానూర్:31జూలై(తెలంగాణ పత్రిక)

మండలంలోని మొగిలి రహదారి బీటి లేచిపోయి పూర్తిగా బురద మయంగా మారింది. ఆరు కిలోమీటర్లు పొడవున ఇలా గుంతలుగా మారింది. ఈ మార్గంలో వాహనాలు నడిచే వీలు లేకుండా పోయింది. అత్యవాసర వాహనాలు సైతం రావడం లేదు, రోగులను ,గర్భిణీలను, ఆస్పత్రులకు తీసుకెళ్లాలంటే ఆటోలో నడిచే వీలు లేకుండా పోయింది. గుంతలు తప్పించి యత్నంలో కొందరు ద్విచక్ర వాహన దారులు ప్రమాదానికి గురవుతున్నారు. ఇదే నరకం అనుభవిస్తున్న పట్టించుకునే వారు లేదని, మసల్గాతాండ,మసల్గా,కోలూర్ తాండా,కోలూర్,వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం మరమ్మత్తులు చేపట్టి రహదారి సౌకర్యాన్ని మెరుగు పరచాలని కోరుతున్నారు.

## మొదటి ప్రమాద హెచ్చరిక జారీ జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 31



శుక్రవారం ఉదయం 10:14 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం 43.00 అడుగులకు చేరుకుంది. ప్రస్తుతం 9,32,288 క్యూసెక్కుల నీరు దిగువకు ప్రవహిస్తున్న నేపథ్యంలో గోదావరిలో మొదటి ప్రమాద హెచ్చరిక (ఫస్ట్ వార్నింగ్) జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. గోదావరి నది పరివాహక ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముంపునకు గురయ్యే ప్రాంతాల ప్రజలను ముందస్తుగా సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా యంత్రాంగం వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తోందని, అవసరమైన అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. ప్రజలు అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని, పుకార్లను నమ్మవద్దని, గోదావరి నది వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో జిల్లా ఫ్లడ్ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని కలెక్టర్ కోరారు.

## ఓటు హక్కు కాపాడుకోండి

-గడువు ముగియకముందే ఎన్యూమరేషన్ ఫారం సమర్పించండి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జూలై 31:

ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు సక్రమంగా నమోద య్యేలా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బీజేపీ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త బిక్షపతి యాదవ్ పిలుపునిచ్చారు. ఎన్యూమరేషన్ ఫారం సమర్పించేందుకు ఇక మూడు రోజులు మాత్రమే గడువు మిగిలి ఉందని, ఇంకా దరఖాస్తు చేయని వారు వెంటనే సంబంధిత బీఎల్‌వో కు ఫారం అందజేయాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారం సమర్పణకు గడువు ముగియడానికి మరో మూడు రోజులు మాత్రమే మిగిలి ఉన్న నేపథ్యంలో అర్హులైన ప్రతి ఓటరు అప్రమత్తంగా వ్యవహరించాలని బీజేపీ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త బిక్షపతి యాదవ్ కోరారు. చివరి రోజు వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా సంబంధిత బీఎల్‌వోకు ఫారం సమర్పించి ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే ఫారం సమర్పించిన వారు తమ దరఖాస్తు స్థితిని ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా పరిశీలించాలని, ఏవైనా అభ్యంతరాలు లేదా లోపాలు ఉంటే వెంటనే సంబంధిత ఎన్నికల నమోదు అధికారి (జు=హా) లేదా బీఎల్‌వోను సంప్రదించి సరిచేసుకోవాలని తెలిపారు. పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా రూపకల్పనలో ప్రతి ఓటరు భాగస్వామ్యం అత్యంత కీలకమని బిక్షపతి యాదవ్ పేర్కొన్నారు. "ఓటు హక్కు భారత రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన ప్రజాస్వామ్య హక్కు. దానిని పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత" అని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి అర్హుడూ తన ఓటు హక్కును కాపాడుకోవాలని, గడువు ముగియకముందే ఎన్యూమరేషన్ ఫారం సమర్పించి ఓటరు జాబితాలో తన పేరు సక్రమంగా నమోదు అయ్యేలా చూసుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఖిలా వనపర్తి సోలార్ ప్లాంట్‌ను వచ్చే వారం ప్రారంభించాలి



-ఎలిగేడులో 15 వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలి

-ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు టెండర్ల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలి

-ధర్మారం మండలంలోని ఖిలా వనపర్తి సోలార్ ప్లాంట్, ఎలిగేడు మండలంలో ప్రతిపాదిత గోదాం స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి జూలై 31 ( తెలంగాణ పత్రిక )

ధర్మారం మండలంలోని ఖిలా వనపర్తి గ్రామంలో నిర్మాణం పూర్తయిన సోలార్ ప్లాంట్‌ను వచ్చే వారం ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ధర్మారం మండలంలోని ఖిలా వనపర్తి గ్రామంలో నిర్మాణం పూర్తయిన సోలార్ ప్లాంట్‌ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా ప్లాంట్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, ప్రారంభోత్సవానికి అవసరమైన ఏర్పాట్లను వెంటనే పూర్తి చేసి వచ్చే వారం ప్లాంట్‌ను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎలిగేడు మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీ ఏ సీ ఎస్ ) ఆధ్వర్యంలో నిర్మించనున్న 15 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంగల గోదాం నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గోదాం నిర్మాణానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. టెండర్ల ప్రక్రియ పూర్తికాగానే నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, నిర్ణీత గడువులో నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఆధునిక నిల్వ సౌకర్యాలు అందుబాటులోకి వచ్చేలా గోదాం నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, పనుల అమలులో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డి.సి.ఓ.శ్రీ మాల, ధర్మారం తహసిల్దార్ శ్రీనివాస్, ఎలిగేడు తహసిల్దార్ యాకన్న, సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# పెద్ది సుదర్శన్ రెడ్డికి బీఆర్ఎస్ నేతల నివాళి

-నిజాంపేటలో సంతాప సభ..
-తెలంగాణ ఉద్యమానికి ఆయన సేవలు చిరస్మరణీయమన్న రంగరాయ ప్రసాద్



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జూలై 31:
తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతిపట్ల సిఎంసి నిజాంపేట సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా రంగరాయ ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేసిన నాయకుడిగా ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారని కొనియాడారు. ఈ సంతాప కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పెద్ది సుదర్శన్ రెడ్డికి నివాళులర్పించారు.

# ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం చేసి రాగి తీగల చోరీ



తానూర్: 31జూలై (తెలంగాణ పత్రిక)
మండలంలోని జౌలా(బి) గ్రామంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చేన్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం చేసి రాగి తీగల చోరీ చేశారు. ఏఎస్సై నర్సింగ్ భాను తెలిపిన వివరాల ప్రకారం



గురువారం రాత్రి జౌలా(బి) గ్రామ శివారులో రైతు వార్లే మారొతి, చెన్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం చేసి రాగి తీగలను ఎత్తుకెళ్లారు. శుక్రవారం గమనించిన రైతు పోలీసులకు, విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. ఏఎస్సై, నర్సింగ్ భాను, విద్యుత్ శాఖ అధికారులు, ఘటన స్థలానికి చేరుకొని ట్రాన్స్ఫార్మర్ ను పరిశీలించి, ఆధారాలు సేకరించారు. గ్రామాల్లో విద్యుత్ పరికరాలు భద్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఏఎస్సై, తెలిపారు..

## మండలంలో నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక

ఆళ్లపల్లి జులై 31(తెలంగాణ పత్రిక)
మండల పరిధిలో నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక లు ఘనంగా జరిగాయి. సభ్యుల ఏకగ్రీవ అభిప్రాయంతో కొత్త కమిటీని ఎన్నుకున్నా



రు. అధికారికంగా నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక అధ్యక్షులుగా ఊకే కిషోర్ బాబు( సాక్ష్యం) ఉపాధ్యక్షులుగా కొమరం వెంకటకృష్ణ (నవ భూమి) ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి రవికుమార్ ( జనం సాక్షి ) కోశాధికారిగాకాసబోయిన వెంకటేశ్వర్లు ( వార్త) కమిటీ సభ్యులుగా యాసారపు సాగర్ ( తెలంగాణ పత్రిక) కొమరం సతీష్ ( మెట్రో విజన్) కోరుకొప్పుల సాగర్( మన భద్రాద్రి ) చామకూరి అన్వేష్ (ఈ మాట ) ఊకే బద్రు ( నినాదం) పాయం పురుషోత్తం (ప్రజా దర్బార్ )నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులందరికీ ప్రెస్ క్లబ్ సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ మండలంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, ప్రజా సమస్యలపై కలం ద్వారా స్పందించడానికి కొత్త కమిటీ కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి







-భూ రీ-సర్వేను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి
-కుటుంబ రిజిస్టర్ ధ్రువపత్రాల జారీకి ప్రాధాన్యత ఇవ్వాలి
-యెల్లంపల్లి ప్రాజెక్టు వద్ద వరద పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలి
-అంతర్గాం తహసీల్దార్ కార్యాలయం, శ్రీపాద యెల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించిన అదనపురెవెన్యూ కలెక్టర్ బి. శ్రీ రాములు

పెద్దపల్లి,ప్రతినిధి జూలై 31 ( తెలంగాణ పత్రిక )
జిల్లాలో ప్రజలకు సంబంధించిన రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు రెవెన్యూ కలెక్టర్ బి. శ్రీరాములు అధికారులను ఆదేశించారు. శుక్రవారం అంతర్గాం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రెవెన్యూ వ్యవహారాలపై సమీక్ష నిర్వహించిన అనంతరం, శ్రీపాద యెల్లంపల్లి ప్రాజెక్టును పరిశీలించి ప్రస్తుత వరద పరిస్థితులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీరాములు మాట్లాడుతూ, ప్రజలకు సంబంధించిన రెవెన్యూ సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం చేపడుతున్న భూ రీ-సర్వే కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. మీసేవా ద్వారా అందిన దరఖాస్తులను ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. కుటుంబ రిజిస్టర్ ధ్రువపత్రాలను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం మాత్రమే జారీ చేయాలని సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో కొంతమంది ఓటు హక్కు పొందేందుకు కుటుంబ రిజిస్టర్ ధ్రువపత్రం కీలకమైనదని, అందువల్ల వాటి జారీని అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని ఆదేశించారు. ఇందుకోసం అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వారికి మాత్రమే ధ్రువపత్రాలు జారీ చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం శ్రీపాద యెల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించిన అదనపు కలెక్టర్ ప్రాజెక్టులో నీటి మట్టం, నీటి నిల్వ, ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో కొనసాగుతున్న వర్షాలు, ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ప్రవాహాల దృష్ట్యా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రాజెక్టు దిగువ ప్రాంతాల్లో నివసించే ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలని, నది పరివాహక ప్రాంతాల్లో ఎవరూ చేపల వేటకు వెళ్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ యెల్లంపల్లి ప్రాజెక్టు నిర్వహణలో పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు. జూలై 31 మధ్యాహ్నం 3 గంటల నాటికి శ్రీపాద యెల్లంపల్లి ప్రాజెక్టులో నీటి మట్టం 147.46 మీటర్లు ఉండగా, పూర్తి నీటి మట్టం 148.00 మీటర్లుగా ఉంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 18.6750 టీఎంసీల నీటి నిల్వ ఉండగా, పూర్తి సామర్థ్యం 20.1754 టీఎంసీలుగా ఉంది. ప్రాజెక్టులోకి 88,705 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 96,428 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో కొనసాగుతోంది. ఇందులో 80,370 క్యూసెక్కుల నీటిని గేట్ల ద్వారా విడుదల చేస్తుండగా, మొత్తం 62 గేట్లలో 15 గేట్లు తెరిచి ఉంచినట్లు అధికారులు అదనపు కలెక్టర్‌కు వివరించారు. ఈ పర్యటనలో అంతర్గాం తహసీల్దార్, శ్రీపాద యెల్లంపల్లి ప్రాజెక్టు అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఎస్పీ రోహిత్ రాజు ఘన సన్మానం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 31
పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం పాటు నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా 37 సంవత్సరాల పాటు పోలీసు శాఖలో సేవలందించిన ఏఎస్ఐ గంట ప్రసాద్ రావు, అలాగే 36 సంవత్సరాల పాటు విశిష్ట సేవలందించిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఓంకారం శ్రీముఖ రాజు పదవీ విరమణ పొందారు. వీరికి జిల్లా ఎస్పీ శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన అధికారులు తమ పోలీసు సేవా అనుభవాలను పంచుకున్నారు. వారి కుటుంబ సభ్యులు కూడా తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పదవీ



విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. వ్యాయామం, యోగా, ధ్యానం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను కొనసాగించాలని సూచించారు. పదవీ విరమణ పొందిన అధికారులు, సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వం నుంచి రావాల్సిన పదవీ విరమణ ప్రయోజనాలు సకాలంలో అందేలా సంబంధిత



అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్య నాయక్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్బి శ్రీశ్రీ ఇన్స్పెక్టర్ ఇ శ్రీనివాస్, ఆర్ఐ కృష్ణారావు, పోలీసు అధికారుల సంఘం సభ్యులు, సిబ్బంది, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశంఖం పూరించాలి

-ఆగస్టు 6 నుంచి రాష్ట్రవ్యాప్త ప్రజా చైతన్య యాత్రలు
-సెప్టెంబర్ 1న 'చలో ఢిల్లీ' విజయవంతం చేయాలి
-జెంజి ఉద్యమం చరిత్రలో మైలురాయి : ఎమ్మెల్యే
-కూనంనేని సాంబశివరావు

పాల్వంచ, జూలై 31 (ప్రజా సమస్య):
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు, ప్రజలు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల--పట్టణ కార్యదర్శులు, ప్రజాసంఘాల జిల్లా బాధ్యుల సమావేశం శుక్రవారం పాల్వంచలోని సిఆర్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల సామాన్య ప్రజలు, రైతులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, కార్మిక హక్కులను పరిరక్షించాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసాన్ని బలోపేతం చేసేందుకు బ్యాలెట్ పేపర్ విధానంలోనే ఎన్నికలు నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. జంతర్ మంతర్ వద్ద యువత చేపట్టిన పోరాటం చారిత్రాత్మక విజయంగా



నిలిచిందని, ప్రభుత్వ నిర్బంధాలకు లొంగకుండా ప్రజాస్వామ్యబద్ధంగా సాగిన జెంజి ఉద్యమం చరిత్రలో ఒక మైలురాయి అని కొనియాడారు. దళితులు, ఆదివాసీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆగస్టు 6 నుంచి 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే సెప్టెంబర్ 1న నిర్వహించే 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా రైతాంగానికి సీతారామ జలాలు అందించాలి పోడు పట్టాలు, పేదలకు ఇండ్లు దక్కే వరకు పోరాటం కొనసాగుతుంది : ఎస్.కే. సాబీర్ పాషా ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే. సాబీర్ పాషా మాట్లాడుతూ సీతారామ, సీతమ్మధార ప్రాజెక్టుల ద్వారా జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. అర్హులైన రైతులకు పోడు పట్టాలు మంజూరు చేయడంలో ప్రభుత్వం జాప్యం చేయడం సరికాదన్నారు. పేదలకు ఇళ్లు, ఇంటి స్థలాలు, ప్రాజెక్టు నిర్వాసితులకు తగిన పరిహారం అందించాలని కోరారు. పాల్వంచలో 800 మెగావాట్ల సామర్థ్యం గల రెండు విద్యుత్ ప్లాంట్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని, ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు అమలు చేయాలని అన్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఆగస్టు 6 నుంచి 12 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తామని, రానున్న రోజుల్లో సిపిఐ ఆధ్వర్యంలో మరింత ఉధృతమైన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు నారాటి ప్రసాద్, సరిరెడ్డి పుల్లారెడ్డి, ఎస్‌డీ సలీం, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్, మున్నా లక్ష్మీకుమారి, అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, కంచర్ల జమలయ్య, రేసు ఎల్లయ్య, వాసిరెడ్డి మురళి, ఉప్పుశెట్టి రాహుల్, కందుల భాస్కర్, దేవరకొండ శంకర్, ఎస్.కే. ఫహీం, మువ్వ వెంకటేశ్వర్లు, మండల--పట్టణ కార్యదర్శులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రత్యేకంగా సిపిఐ నాయకుడు మేయర్ మూడ్ గణేష్ కూడా సమావేశంలో పాల్గొని ప్రజా సమస్యలపై పార్టీ చేపట్టే ఉద్యమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

# ప్రతీరోజు కనీసం 28 రేకుల బొగ్గు రవాణా చేయాలి

-థర్మల్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడాలి.
-వర్షాకాలం వరదల సమయంలో స్థానిక ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయంతో పనిచేయాలి.
-సమీక్షలో సీఎండీ డా. బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశాలు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 31



రాష్ట్రంలో విద్యుత్ అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర థర్మల్ విద్యుత్ కేంద్రాలకు నిరంతరాయంగా బొగ్గు సరఫరా చేసేందుకు సింగరేణి సంస్థ పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉందని సీఎండీ డా. బుద్ధప్రకాష్ జ్యోతి తెలిపారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల డిమాండ్ మేరకు రోజుకు 28 నుంచి 32 రేకుల ద్వారా నాణ్యమైన బొగ్గు సరఫరా చేయాలని అన్ని ఏరియాల జీఎంలకు ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ నుంచి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపు, నాణ్యత అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాల కారణంగా ఓపెన్‌కాస్ట్ గనుల ఉత్పత్తిపై కొంత ప్రభావం పడినా, ముందస్తు జాగ్రత్తలతో నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను తప్పకుండా సాధించాలని సూచించారు. అదే సమయంలో వర్షాకాలంలో భూగర్భ గనుల ఉత్పత్తిని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలన్నారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలకు తొలి ప్రాధాన్యం ఇస్తూ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు 75-80 శాతం బొగ్గును సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో గోదావరి పరివాహక ప్రాంతాల్లో వరద ముప్పును దృష్టిలో ఉంచుకుని, స్థానిక ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ సింగరేణి రెస్క్యూ బృందాలు, ఇతర విభాగాల అధికారులు వెంటనే సహాయక చర్యల్లో పాల్గొనేలా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. బొగ్గు ఉత్పత్తికి అనుగుణంగా అన్ని ఓపెన్‌కాస్ట్ గనుల్లో లక్ష్య సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ ఆర్థిక సంవత్సర లక్ష్యాలను పూర్తి చేయడంతో పాటు భవిష్యత్తులో 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని, 500 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యాన్ని చేరుకునేందుకు కొత్త గనులకు అవసరమైన వివిధ అనుమతుల సాధన ప్రక్రియను ఇప్పటి నుంచే వేగవంతం చేయాలని సూచించారు. సమావేశంలో డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ (ఆపరేషన్స్), డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు (పీ అండ్ పీ) , డైరెక్టర్ గౌతమ్ పోట్రు (పర్సనల్, ఫైనాన్స్), డైరెక్టర్ (ఈడఎం) ఎం. తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న, జీఎం (కోఆర్డినేషన్, మార్కెటింగ్) టి. శ్రీనివాస్, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ విభాగాల జనరల్ మేనేజర్లు, శాఖాధిపతులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ గ్యారేజ్ లో కృష్ణయ్య చేసిన సేవలు మరువలేనివి

-పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన ఆర్టీసీ గ్యారేజ్ కార్మికులు-

మిర్యాలగూడ ప్రతినిధి// జూలై 31:(తెలంగాణ పత్రిక):-



టీ.జి.ఎస్.ఆర్.టి.సి లో గత 36 సంవత్సరాలు గా సూర్యాపేట, కోదాడ,దేవరకొండ, మిర్యాలగూడ ఆర్ టి.సి డిపో లలో లీడింగ్ మెకానిక్ గా, సూపర్వైజర్ గా రాగోజు కృష్ణయ్య విధులు నిర్వహించి శుక్రవారం మిర్యాలగూడ ఆర్. టి సి గ్యారేజ్ లో తోటి ఉద్యోగుల అభినందనల తో అందరి చేత విశిష్ట మన్నాలను పొంది కుటుంబ ఉన్నతికి తల్లి లాంటి ఆర్టీసీ పురోభివృద్ధికి నిరంతరం శ్రమించి ఎందరికో ఆదర్శంగా నిలిచి తోటి ఆర్టీసీ కార్మికులతో కలిసి ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా డిపో మేనేజర్ రామ్మోహన్ రావు, గ్యారేజ్ ఇంచార్జి యాదగిరి పాల్గొని మాట్లాడుతూ 36 సంవత్సరాలుగా ఆర్టీసీలో విధులు నిర్వహిస్తూ ఏనాడు ఎలాంటి తప్పిదం లేకుండా అందర్నీ కలుపుకొంటూ తన పని తాను చేసుకుంటూ సహచర ఉద్యోగులతో కలిసిమెలిసి పనిచేసేవాడన్నారు. కృష్ణయ్య మృదుస్వభావి అని, తాను ఎక్కడ ఉన్నా ఆర్టీసీ కార్మికులకు అందుబాటులో ఉంటూ సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. కృష్ణయ్య మాట్లాడతూ ఆర్టీసీ చెట్టు లాంటిదని చెట్టు ఏ విధంగా నీడనిస్తుందో కార్మికులకు డిపో చెట్టు లాంటిదని వారన్నారు. అనంతరం ఆర్టీసీ కార్మికులతో కలిసి కృష్ణయ్య అనిత దంపతులకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి హృదయపూర్వక పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ గ్యారేజ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ ఉద్యోగుల డిమాండ్ లను నెరవేర్చాలని నిరసన

జూలై 31, మునగాల , తెలంగాణ పత్రిక



మునగాల మండల విబిజి రామ్ జీ (ఉపాధి హామీ పథకం ) ఉద్యోగుల వేతన శ్రేణి కోసం పెన్‌డౌన్, షట్‌డౌన్ నిరసన కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. విబిజి రామ్ జీ పథకం కింద పనిచేస్తున్న ఉద్యోగులకు తగిన వేతన శ్రేణి మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ, విబిజి రామ్ జీ రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం నుంచి ఉద్యోగులు పెన్‌డౌన్, షట్‌డౌన్ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. “మా సేవలకు గుర్తింపు కావాలి మా హక్కుగా వేతన శ్రేణి కావాలి!” అంటూ నినాదాలు చేసి శాంతియుత నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. విబిజి రామ్ జీ కార్యక్రమాల అమలులో ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తూ, గ్రామీణాభివృద్ధి, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో నిరంతరం సేవలందిస్తున్నప్పటికీ, తమకు తగిన వేతన శ్రేణి లేకపోవడం వల్ల ఉద్యోగులు ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. నిరసనలో బాగంగా మండల ఎంపిడిఓ కి వినతిపత్రం అందించారు.ప్రభుత్వం వెంటనే విబిజి రామ్ జీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌ను పరిశీలించి, తగిన వేతన శ్రేణి మంజూరు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించే వరకు శాంతియుతంగా తమ నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని జేఏసీ నాయకులు, ఉద్యోగులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో, టి ఎ, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజుపేట పీఎం శ్రీ పాఠశాలలో మధ్యాహ్న భోజన మెనూకు తూట్లు



-కూరలు మార్చేసి తమకిష్టమొచ్చినట్లు వడ్డిస్తున్న నిర్వాహకులు
-పట్టించుకోని ప్రధానోపాధ్యాయులు, ఇంచార్జ్
-విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం డిఈఓ సిద్ధార్థ్ రెడ్డి

మంగపేట, జులై 31( తెలంగాణ పత్రిక ):

ప్రభుత్వం పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే సదుద్దేశంతో ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల దారితప్పుతోంది. మంగపేట మండలం రాజుపేట గ్రామంలోని ‘పీఎం శ్రీ’ పాఠశాలలో ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. శుక్రవారం పాఠశాలలో మొత్తం 175 మంది విద్యార్థులకు గాను 119 మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం శుక్రవారం రోజున విద్యార్థులకు వెజిటెబుల్ మిక్స్ కర్రీ, సాంబార్, అన్నం మరియు కోడిగుడ్డు అందించాల్సి ఉంది. కానీ, మధ్యాహ్న భోజన నిర్వాహకులు నిబంధనలను పక్కనపెట్టి కేవలం ఆకుకూర పప్పు, గుడ్డు, అన్నం మాత్రమే వడ్డించారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





అధికారుల పర్యవేక్షణ లోపించడంతో నిర్వాహకులు తమ ఇష్టారాజ్యంగా భోజనం పెడుతున్నారని ఆరోపిస్తున్నారు.

**పట్టించుకోని హెచ్ఎం, ఇంచార్జ్..**

పాఠశాలలో విద్యార్థులకు సరైన ఆహారం అందుతుందో లేదో చూడాల్సిన ప్రధానోపాధ్యాయులు , మిడ్ డే మీల్స్ ఇంచార్జ్ కనీసం పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పౌష్టికాహారంతో కూడిన మెనూను రూపకల్పన చేస్తే, పాఠశాల యాజమాన్యం మాత్రం తమ నిర్లక్ష్యంతో దాని ఉద్దేశాన్ని నీరుగారుస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం: ములుగు డిఈఓ సిద్ధార్థ్ రెడ్డి**

ఈ విషయమై ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ్ రెడ్డిని వివరణ కోరగా.. ప్రతి పాఠశాలలోనూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనం అందించాలని స్పష్టం చేశారు. రాజుపేట పీఎం శ్రీ పాఠశాలలో మెనూ అమలు చేయడం లేదనే విషయం తన దృష్టికి వచ్చిందని, దీనిపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## పర్యావరణ సమతుల్యతను కాపాడటం లో మొక్కల పాత్ర కీలకం



మునగాల, జూలై 31, తెలంగాణ పత్రిక

ఆకుపాముల వద్ద గల మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాల (చిలుకూరు) నందు ముఖ్య అతిదులు గా హాజరైన యం యస్ విద్యా సంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, సీఈవో యస్ యస్ రావులు పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ వీరయ్య తో కలిసి శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ మొక్కలు నాటడం వలన మానవునికి ప్రాణవాయువు అయిన ఆక్సిజన్ ను మంచి ఔషదాలను అందిస్తాయని అన్నారు. అనంతరం పాఠశాలలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అందించిన 34 కంప్యూటర్ ల లాబ్ ను నాగిరెడ్డి యస్ యస్ రావు లు ప్రారంభించారు. విద్యార్థులకు కంప్యూటర్ జ్ఞానం అవసరమని రాష్ట్ర ప్రభుత్వం ఈ పాఠశాలకు అందించడం అభినందనీయమని నాగిరెడ్డి అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో గురుకులాలను ఏర్పాటు చేసిందని, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు చిత్తశుద్ధి తో పనిచేసి మంచి ఫలితాలు తీసుకురావాలని కోరారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు అతిథులు పందిరి నాగిరెడ్డి, యస్ యస్ రావు లకు పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బ్రహ్మచారి, మధు,స్వాతి, రామక్రిష్ణ విజయ్ కుమార్, రాధాకృష్ణ, రాజేష్, బాలసైదులు, వీరస్వామి, రాజ్ కుమార్, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా ఉన్న నూతన గ్రామ పంచాయతీ భవనం వెంటనే నిర్మించాలి



మాడుగులపల్లి//నల్గొండ//జూలై 31:(తెలంగాణ పత్రిక):-

మాడుగులపల్లి మండలం ఆగామోత్కూర్ గ్రామంలో అసంపూర్తిగా వదిలేసిన గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని సీపీఎం మండల కమిటీ సభ్యులు పతాని శ్రీను, గ్రామ శాఖ కార్యదర్శి బంటు రాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు ప్రారంభ నిర్మాణ దశలోనే అసంపూర్తిగా వదిలేసిన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాన్ని గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం 20 లక్షల రూపాయల నిర్మాణ వ్యయంతో గ్రామ పంచాయతీ నూతన భవనం మంజూరు చేశారు. నిర్మాణం ప్రారంభించిన సమయంలో బేస్ మెంట్ కు ఇసుకకు బదులుగా డస్ట్ వాడుతున్న క్రమంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రశ్నించగా సదరు కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించకపోగా నిర్మాణం అర్థాంతరంగా నిలిపివేయడం సరికాదన్నారు. ఇప్పటికీ నెలలు గుడుస్తున్నా కూడా మేస్త్రిలు, కూలీలు దొరకడం లేదని సాకుతో పట్టించుకోవడం లేదన్నారు. నిత్యం గ్రామస్తులు అనేక అవసరాల రీత్యా వస్తున్న ప్రస్తుత గ్రామ పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరుకున్నందున నూతన భవనం వెంటనే పూర్తి చేయాలన్నారు. లేని పక్షంలో ఈ విషయం పంచాయతీ రాజ్ శాఖ పై స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని హెచ్చరించారు. వారి వెంట గ్రామస్తులు బంటు సైదులు, కోటయ్య, అంజయ్య, జానయ్య, నాగేష్, బొడ్డు శ్రీను, పల్ల జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో బండి లక్ష్మప్పకు సన్మానం

నంగునూరు, జూలై 31(తెలంగాణ పత్రిక):



నంగునూరు మండల ఎంపీడీవోగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన బండి లక్ష్మప్పను కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. పదవీ విరమణ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు అచ్చిన సత్తయ్య శాలువాతో సత్కరించి, ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలకు అంకితభావంతో పనిచేసి మండల అభివృద్ధికి బండి లక్ష్మప్ప చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో చురుకుగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాండ్ల రమేశ్, సందబోయిన తిరుపతి, పంగ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొని బండి లక్ష్మప్పకు శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ పత్రిక



# ఉపాధ్యాయుని దాతృత్వం



పాపన్నపేట, జులై 31:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయుడు మంగ నర్సింలు తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. మండల పరిధిలోని గాజులగూడెం పాఠశాలలో తల్లిదండ్రి లేని రెండో తరగతి విద్యార్థి ప్రేమ్ కుమార్ ప్రతిభను గుర్తించి 5116 రూపాయల చెక్కును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయిసిరి కి అందించారు. తన కూతురు సహస్ర పుట్టినరోజు పురస్కరించుకొని ఈ చెక్ అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిసిరి, ఉపాధ్యాయులు రవీందర్ ; వేణుగోపాల్ ; వడ్ల సాయిలు పాఠశాల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ఆగస్టు 10న 'జైల్ భరో'ను విజయవంతం చేయండి: సిఐటియు డిమాండ్




తెలంగాణ పత్రిక దమ్మపేట జూలై 31

దమ్మపేటలో 'జైల్ భరో' ప్రచార సమావేశాలుదకేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న నిర్వహించే 'జైల్ భరో' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ప్రచారంలో భాగంగా లింగాలపల్లి, తాటిమల్లమ్మ గుంపు, మల్కారం, దమ్మపేట, మందలపల్లి గ్రామాల్లో అంగన్వాడీ, ఆశా వర్కర్లతో సమావేశాలు నిర్వహించారు. పిట్టల అర్జున్ వ్యాఖ్యలు: రాయితీల రద్దు: దేశంలో స్కీమ్ వర్కర్లు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలకు అందుతున్న కొద్దిపాటి సబ్సిడీలను కూడా కేంద్ర ప్రభుత్వం రద్దు చేస్తోంది. కార్పొరేట్లకు కొమ్ము: సామాన్యుల సబ్సిడీలను కోత కోస్తూ, బడా పెట్టుబడిదారులకు, బహుళజాతి కంపెనీలకు విచ్చలవిడిగా రాయితీలు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వానికి పాలించే అర్హత లేదు. క్విట్ ఇండియా స్ఫూర్తితో ప్రజాపోరాటం: నాడు క్విట్ ఇండియా నినాదంతో బ్రిటిష్ వారిని దేశం నుంచి వెళ్లగొట్టిన స్ఫూర్తితో, నేడు కేంద్రంలోని మోదీ ప్రభుత్వ కార్పొరేట్, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి. ఆగస్టు 10న జరగబోయే జైల్ భరో కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల ముట్టడికి రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశాల్లో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, వజ్రమ్మ, సరోజిని, భద్రమ్మ, కృప, తిరుపతమ్మ, చిట్టెమ్మ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ నామ స్మరణతో ఆధ్యాత్మిక చైతన్యం

- మనశ్శాంతికి శ్రీరామ హృదయం మార్గం
- భక్తిశ్రద్ధలతో శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం

ఆత్మకూరు, జూలై 31 (తెలంగాణ పత్రిక):



ఆధ్యాత్మికత మనిషికి మానసిక ప్రశాంతతను, ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదిస్తుందని చౌళ్ళపల్లి సర్పంచ్ మోరె రాజేశ్వర్ రావు అన్నారు. మండలంలోని చౌల్లపెల్లి గ్రామంలో గురువారం రాత్రి వికాస తరంగిణి ఆధ్వర్యంలో చిన్న జీయర్ స్వామి జన్మదినోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన శ్రీరామ హృదయం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమం సందర్భంగా శ్రీరామ కలశ పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించి, అనంతరం శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చేసి భగవన్నామ స్మరణలో భక్తులు లీనమయ్యారు. వేద మంత్రోచ్చారణలు, శ్రీరామ నామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి బాధ్యులు, పోలు రాజేష్ కుమార్ , టింగిల్కారి సత్యనారాయణ, నాగ బండి శివప్రసాద్, చౌల్లపెల్లి భజన మండలి సభ్యులు, గ్రామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమం అనంతరం లోకక్షేమం, సర్వజన సుఖశాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# 50 వేల మెట్రిక్ టన్నుల ప్రాసెసింగ్‌తో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మరో రికార్డు







నంగునూరు, జూలై 31(తెలంగాణ పత్రిక):

తెలంగాణలో ఆయిల్ పామ్ సాగును దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చేపట్టిన చర్యలకు నర్మెట ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ప్లాంట్ ప్రతీకగా నిలుస్తోంది. సిద్ధిపేట జిల్లా నర్మెటలో తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక ప్లాంట్ కేవలం ప్రాసెసింగ్ కేంద్రంగానే కాకుండా రైతు సంక్షేమం, పారిశ్రామిక అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ఉపాధి కల్పనకు కేంద్ర బిందువుగా మారింది. 2025--26 సంవత్సరంలో జూలై 29వ తేదీ వరకు వరకు మొత్తం 50,141.11 మెట్రిక్ టన్నుల తాజా పండ్ల గెలల(ఫ్రెష్ ఫ్రూట్ బంచెస్ ఎఫ్ఎఫ్బీ) ప్రాసెస్ చేసి రాష్ట్రంలోనే కాక దేశవ్యాప్తంగా ఆయిల్ పామ్ రంగంలో మరో కీలక మైలురాయిని నమోదు చేసింది. ఇది తెలంగాణలో ఆయిల్ పామ్ సాగు వేగంగా విస్తరిస్తోందనే విషయాన్ని స్పష్టం చేస్తోంది.ద50 వేల మెట్రిక్ టన్నులకు పైగా తాజా పండ్ల గెలల ప్రాసెసింగ్ ద్వారా ప్లాంట్ 8,969.66 మెట్రిక్ టన్నుల క్రూడ్ పామ్ ఆయిల్ ఉత్పత్తి అయ్యింది. 5,220.00 మెట్రిక్ టన్నుల పామ్ నట్స్, 856.71 మెట్రిక్ టన్నుల పామ్ కర్నల్ ఆయిల్ ఉత్పత్తి చేసింది. ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఆధునిక యంత్రాల ద్వారా ఉత్పత్తి కొనసాగుతోంది. ఏప్రిల్, మే, జూన్, జూలై నెలల్లో వరుసగా 10 వేల మెట్రిక్ టన్నులకు పైగా తాజా పండ్ల గెలల ప్రాసెసింగ్ చేయడం ప్లాంట్ సామర్థ్యానికి నిదర్శనంగా మారింది. రైతుల నుంచి వచ్చే దిగుబడిని ఎలాంటి జాప్యం లేకుండా స్వీకరించి వేగంగా ప్రాసెస్ చేయడం వల్ల ఆయిల్ రికవరీ పెరుగుతోంది. రైతులకు మెరుగైన ఆదాయం లభిస్తోంది. ఆయిల్ పామ్ పండ్లలో నాణ్యత నిల్వ ఉండే సమయం చాలా తక్కువ. ఈ నేపథ్యంలో రైతులు తీసుకొచ్చిన తాజా పండ్ల గెలలను 24 గంటల్లోపు ప్రాసెస్ చేస్తున్నారు. దీని ద్వారా ఆయిల్ నాణ్యత కాపాడుతున్నారు. అధిక దిగుబడి సాధిస్తున్నారు. దీని వల్ల రైతులకు న్యాయమైన ధర, వేగవంతమైన చెల్లింపులు, రవాణా ఖర్చుల తగ్గదల వంటి ప్రయోజనాలు కలుగుతున్నాయి. ప్రస్తుతం గంటకు 30 టన్నుల ప్రాసెసింగ్ సామర్థ్యంతో పనిచేస్తున్న ఈ ప్లాంట్‌ను భవిష్యత్తులో 120 టన్నుల సామర్థ్యానికి విస్తరించేలా రూపకల్పన చేశారు. ప్లాంట్‌లో నాలుగు మెగావాట్ల క్యాప్టివ్ బయోమాస్ పవర్ ప్లాంట్, 40 టన్నుల సామర్థ్యంతో పామ్ కర్నల్ క్రషింగ్ యూనిట్,రోజుకు 360 కిలో లీటర్ల మల్టిపుల్ ఎఫెక్ట్ ఎవాపొరేటర్, జీరో లిక్విడ్ డిశ్చార్జ్ వ్యవస్థ,2,000 మెట్రిక్ టన్నుల తాజా పండ్ల గెలల నిల్వ సదుపాయం, భవిష్యత్తులో రోజుకు 250 టన్నుల రిఫైనరీ ఏర్పాటు కోసం ప్రణాళిక వంటి ఆధునిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.పరిశ్రమల అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు ఫ్యాక్టరీ సమాన ప్రాధాన్యం ఇస్తోంది. ప్లాంట్‌లో 10 కోట్ల లీటర్ల సామర్థ్యం గల నీటి నిల్వ చెరువు ఏర్పాటు చేశారు. మల్టిపుల్ ఎఫెక్ట్ ఎవాపొరేటర్, జీరో లిక్విడ్ డిశ్చార్జ్ వ్యవస్థల ద్వారా నీటిని పూర్తిగా శుద్ధి చేస్తున్నారు. శుద్ధి చేసిన నీటిని తిరిగి వినియోగిస్తున్నారు. బయోమాస్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తితో కార్బన్ ఉద్గారాలను తగ్గించి పర్యావరణ హిత పారిశ్రామిక నమూనాగా నిలుస్తోంది. రైతు సేవా కేంద్రాల ద్వారా సాగు నుంచి పంట కోత వరకు సాంకేతిక సూచనలు, పండ్ల సేకరణ, రవాణా, ప్రాసెసింగ్ వంటి సేవలు అందిస్తున్నారు. రైతులకు సమీపంలోనే ప్లాంట్ ఉండటంతో రవాణా సమయం, ఖర్చు తగ్గి నాణ్యమైన ఉత్పత్తులు సిద్ధమవుతున్నాయి. ఆయిల్ పామ్ సాగు విస్తరణతో రైతుల ఆదాయం పెరగడమే కాకుండా గ్రామీణ యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతున్నాయి. రవాణా, నిర్వహణ, ప్రాసెసింగ్, సేవా కేంద్రాలు, అనుబంధ పరిశ్రమల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు లభిస్తోంది. భారత దేశంలో వంటనూనెల దిగుమతులపై ఆధారపడే పరిస్థితిని తగ్గించడంలో ఆయిల్ పామ్ సాగు కీలక పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో నర్మెట ప్లాంట్ తెలంగాణకే కాక దేశ ఆహార భద్రతకు కూడా దోహదపడే కీలక ప్రాజెక్టుగా మారుతోంది. ప్లాంట్ సామర్థ్యాన్ని గంటకు 120 టన్నులకు పెంచడం, రోజుకు 250 టన్నుల రిఫైనరీ ఏర్పాటు చేయడం, మరిన్ని రైతు సేవా కేంద్రాలను ప్రారంభించడం ద్వారా ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించి తెలంగాణను దేశంలోనే ఆయిల్ పామ్ ఉత్పత్తి, ప్రాసెసింగ్‌లో అగ్రస్థానంలో నిలపాలని ఫ్యాక్టరీ యాజమాన్యం లక్ష్యంగా పెట్టుకుంది.

# ఘనంగా డీజిల్ ఆటో సంక్షేమ సంఘం ప్రమాణ స్వీకార మహోత్సవం





జగిత్యాల, జూలై 31(తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని ఉన్న డీజిల్ ఆటో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జూలై 5 ఎన్నికలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల్లో ద్యావర శ్రీనివాస్ ప్రెసిడెంట్ గా ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా ఎండీ అయూబ్ పాషా ఎన్నికయ్యారు. శుక్రవారం రోజున దేవిశ్రీ గార్డెన్ లో ఏర్పాటు చేసిన ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమం ఆటో సంక్షేమ సంఘం ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రెసిడెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ నన్ను గెలిపించినదుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఆటో కార్మికులకు ఏ సమస్య వచ్చిన నా సమస్యగా భావించి అందుబాటులో ఉంటు అంకిత భావంతో పని చేస్తానని పేర్కొన్నారు. ప్రముఖ న్యాయవాది రాచకొండ శ్రీ రాములు మాట్లాడుతూ ఆటోలో ప్రయాణించే వారిని మహిళలు బాలికలు వృద్ధుల పట్ల గౌరవంగా ఉంటు గమ్యస్థానాలకు చేరే విధంగా ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు తప్పకుండ ఉండాలని మైనార్లకు ఆటోలు ఇవ్వద్దని ఆటోలకు ఇన్సూరెన్స్ పొల్యూషన్ తప్పకుండ ఉండాలని కోరారు. ప్రభుత్వం పరంగా కొంత ఇబ్బంది కల్గుతున్న మాట వాస్తవమే అని వాటిని పుడ్చేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచిస్తూ నూతన కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ తునికి మధుసూదన్ గౌరవ అధ్యక్షుడు బోల్లి శేఖర్ ఉపాధ్యక్షుడు ఎస్కే అలీం కొండు శ్రీనివాస్ రావ్ భోగ శ్రీనివాస్ ఎండి ముజిబ్ ఆటో సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

-ఖాళీ డాక్టర్ పోస్టులను వెంటనే భర్తీ చేసి అవసరమైన సదుపాయాలు కల్పించాలి

-పాలడుగు ప్రభావతి, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు

మిర్యాలగూడ ప్రతినిధి// జూలై 31:(తెలంగాణ పత్రిక):-



పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలంటే ప్రభుత్వ దవాఖానలను బలోపేతం చేయడం అత్యవసరమని, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేసి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఐద్వా ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన సర్వే అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందాల్సిన వైద్య సేవలు అనేక చోట్ల సిబ్బంది కొరత, మందుల కొరత, పరికరాల లేమి కారణంగా పూర్తిస్థాయిలో అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆసుపత్రుల్లో రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ తగిన సంఖ్యలో వైద్యులు లేకపోవడంతో రోగులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందన్నారు. అవసరమైన పరీక్షల కోసం ప్రైవేట్ డయాగ్నస్టిక్ కేంద్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని, దీంతో పేద ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులకు ప్రత్యేక వైద్య సేవలు మరింత బలోపేతం చేయాలని, అత్యవసర విభాగాలు 24గంటలు సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆసుపత్రుల్లో అవసరమైన అన్ని రకాల మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని, రక్తపరీక్షలు, స్కానింగ్, ఎక్స్‌రే, ఇతర నిర్ధారణ పరీక్షల కోసం ఆధునిక పరికరాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్లు, రోగులకు పడకలు, ఫ్యాన్లు, తగినంత విద్యుత్, వేచివుండే షెడ్లు, తల్లిపాలు ఇచ్చే గదులు వంటి ప్రాథమిక సౌకర్యాలు మెరుగుపరచాలని అన్నారు. రోగులు, వారి సహాయకులతో గౌరవప్రదంగా వ్యవహరించేలా సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వాలని కోరారు. ఐద్వా ప్రధాన డిమాండ్లు: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న డాక్టర్లు, నర్సులు, సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలి...అవసరమైన మం దులు, వైద్య పరికరాలు నిరంతరం అందుబాటులో ఉంచాలి...అన్ని నిర్ధారణ పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ఉచితంగా నిర్వహించాలి... ఆసుపత్రుల్లో పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్లు, పడకలు తదితర సౌకర్యాలు మెరుగుపరచాలి...గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు బలోపేతం చేయాలి...పేద ప్రజలకు ఉచిత, నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలి... ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేయాలని, లేకపోతే ప్రజలను సమీకరించి ఐద్వా ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని పాలడుగు ప్రభావతి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వ జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన, జిల్లా కమిటీ సభ్యు రాళ్లు మనుల అరుణ, కొంపెల్లి కౌసల్య, ఐద్వా నాయకులు సూదిని కళమ్మ, లలిత, తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెమ్ రాజు ఘన సన్మానం







**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 31**

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్గా (జియం) అద్భుతమైన సేవలు అందించిన ఎం. షాలెమ్ రాజు నేడు శుక్రవారం న ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా రుద్రంపూర్ ఆర్ సి ఓ ఏ క్లబ్ లో సింగరేణి అధికారులు, గుర్తింపు పొందిన కార్మిక సంఘాల నాయకులు సిబ్బంది ఆధ్వర్యంలో వారికి అత్యంత ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. 38 సంవత్సరాలు సంస్థ లో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో, రక్షణ చర్యల అమలులో ఉద్యోగుల సంక్షేమంలో వారు పోషించిన విశేష పాత్రను ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. ఎం. షాలెమ్ రాజు మైనింగ్ ఇంజనీర్గా సింగరేణి సంస్థలో ప్రస్థానాన్ని ప్రారంభించి, తన ప్రతిభతో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించారు. గతంలో వారు ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్గా విజయవంతంగా సేవలందించి, అక్కడి నుండి బదిలీపై 19-06-2023 న కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్గా విధుల్లో చేరారు. కొత్తగూడెం ఏరియా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి తన అద్భుతమైన నిర్వహణా సామర్థ్యంతో గనులలో రక్షణతో కూడిన ఉత్పత్తిని పెంచడమే కాకుండా, ఉద్యోగులతో తోటి అధికారులతో ఎల్లప్పుడూ సమన్వయం పాటిస్తూ ఏరియాను ప్రగతి పథంలో నడిపించారు. ఈ వీడ్కోలు సభలో సింగరేణి ఉన్నతాధికారులు మాట్లాడుతూ, ఎం. షాలెమ్ రాజు సుదీర్ఘ మైనింగ్ అనుభవం సంస్థకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చాయి. ఇల్లందు, కొత్తగూడెం లాంటి కీలకమైన ఏరియాలకు జీఎంగా వ్యవహరించి క్లిష్ట పరిస్థితుల్లో కూడా గనుల నిర్వహణను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లారు. వారు శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, పూర్తి ఆరోగ్యంతో గడపాలని ఆకాంక్షిస్తున్నాము అని పేర్కొన్నారు. తన పదవీ విరమణ సందర్భంగా ఎం. షాలెమ్ రాజు మాట్లాడుతూ, సింగరేణి లాంటి ప్రతిష్టాత్మక సంస్థలో సుదీర్ఘకాలం పనిచేసి, జీఎంగా పదవీ విరమణ చేయడం ఆయన కెరీర్లో అత్యంత సంతృప్తిని ఇచ్చిన మహత్తర ఘట్టం అని నా ప్రయాణంలో నిరంతరం సహకరించిన గౌరవ యాజమాన్యానికి, తోటి అధికారులకు ముఖ్యంగా రాత్రింబవళ్లు శ్రమించే నా సింగరేణి సోదరులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు అని పంచుకున్నారు. ఈ వేడుకలో సహచర అధికారులు, ఉద్యోగులు ఎం. షాలెమ్ రాజు దంపతులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను బహుకరించారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో సింగరేణి వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, కార్మిక ప్రతినిధులు ఉద్యోగులు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో వరల్డ్ పెయింటింగ్ డే

**-నేడు ప్రపంచ పెయింటింగ్ దినోత్సవం**





**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 31 (తెలంగాణ పత్రిక):**

తెలంగాణ అస్తిత్వం ఆగస్టు 01న వరల్డ్ పెయింటింగ్ డే పురస్కరించుకొని స్థానిక రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో తెలంగాణ బతుకు చిత్రాల ప్రదర్శనను అంతర్జాతీయ చిత్రకా రులు రుస్తుం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో చిత్రకళ ప్రాము ఖ్యత ఆవశ్యకత గురించి వివరిస్తూ చిత్రాన్ని చిత్తరువు, చిత్రలేఖనం, పెయింటింగ్ అని ఆదిమానవుని ప్రస్థానం ప్రకృతిలో ఉరుములకు మెరుపులకు భయపడి గుహలల్లో దాక్కొని శక్తి ఆకారాన్ని గీసుకొని శరను పొందినాడాని, దైనందిన జీవన విధానాన్ని రాళ్లపై చెక్కుకొని నాటినుండి నేటివరకు చిత్రకళా ఎన్నో రకాలుగా రూపాంతరం చెంది రకరకాల పేపర్స్ క్యాన్వాస్ ప్రకృతిలో ప్రతి వస్తువు సంస్కృతులపై చిత్రకళ తన ఉనికిని చాటారని తెలిపారు. ఆధునిక యుగంలో డ్రాయింగ్, డిజైన్, స్కల్ప్చర్, పెయింటింగ్ ప్రార్థనా, గుళ్ళు గోపురాలు శిల్పాలు ఆర్కిటేక్ డ్యాములు ఇంజనీ రింగ్ వైద్య విద్య వ్యాపార సినిమా ప్రెస్ చరిత్ర ప్రపంచ సంస్కృతి మొదలగు వాటిపై చిత్రకళ పెయింటింగ్ రేఖా రంగుల విన్యాస ప్రభావం ప్రతి రంగంపై పులుముకుంది. వరల్డ్ పెయింటింగ్ డే అందరి జీవితాలను కళావంతం చేయాలని ఐక్యత శాంతి సౌభాగ్యాలను పెంపొందించాలని ప్రఖ్యాత చిత్రకారులు రుస్తుం ఆకాక్షించారు. ఆర్ ఎ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్ర కారుడు నహీంరుస్తుం, నేచర్ ఆర్టిస్ట్ రూబినా రుస్తుం, రహీమ్ ఎం డి తదితరులు పాల్గొన్నారు.

## హిందూ స్మశానవాటికలో రెండు విశ్రాంతి గదుల ఏర్పాటు..

# ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**-సొంత ఇల్లు లేని వారు, నిరుపేదలు, ఆప్తులు కోల్పోయిన సమయంలో అంత్యక్రియలు పూర్తయ్యే వరకు ఈ గదులను వినియోగించుకునేలా ఏర్పాటు**





**మిర్యాలగూడ ప్రతినిధి//జూలై 31:(తెలంగాణ పత్రిక):-**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని హిందూ స్మశానవాటికను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. స్మశానవాటిక పరిసరాల్లో చెట్లు అధికంగా పెరిగి ఉండటం, పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేకపోవడాన్ని గమనించి వెంటనే మున్సిపల్ అధికారులకు ఫోన్ చేసి అసంతృప్తి వ్యక్తం చేశారు. స్మశానవాటిక పరిసరాలను ప్రతిరోజూ మున్సిపల్ కార్మికులతో శుభ్రపరచాలని, పరిశుభ్రమైన వాతావరణాన్ని నిరంతరం కొనసాగించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ సొంత ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలు అద్దె ఇళ్లలో నివసిస్తూ కుటుంబ సభ్యుల మరణానంతరం అంత్యక్రియల సమయంలో తాత్కాలికంగా ఉండేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసింది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే ఉద్దేశంతో బిఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ మరియు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సహకారంతో హిందూ స్మశానవాటిక ప్రాంగణంలో రెండు విశ్రాంతి గదులను నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రకటించారు. సొంత ఇళ్లు లేని కుటుంబాలు తమ ఆప్తులను కోల్పోయిన సమయంలో అంత్యక్రియలు పూర్తయ్యే వరకు ఆ గదులను వినియోగించుకునేలా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అద్దె ఇళ్లలో ఉంటున్న కుటుంబాల్లో ఎవరైనా అకస్మాత్తుగా చనిపోతే ఇల్లు కీడు అవుతుందనే అంధవిశ్వాసాలతో యజమానులు మృతదేహాన్ని ఇంట్లోకి అనుమతించని సంఘటనలు ఇటీవల ఎంతోమందిని కలచివేశాయి. కన్నవారిని, కట్టుకున్నవారిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబాలు, శవాన్ని రోడ్డుపై పెట్టుకుని నరకయాతన అనుభవించిన దయనీయ పరిస్థితులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రస్తావించారు. మానవతా దృక్పథంతో చేపడుతున్న ఈ కార్యక్రమం నిరుపేద కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం పూజారి రామకృష్ణ ఉద్యోగ విరమణ

**జగిత్యాల, జూలై 31(తెలంగాణ పత్రిక):**



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చిన్న నాటి మిత్రుడు కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం పూజారి రామకృష్ణ శుక్రవారం ఉద్యోగ విరమణ చేయగా పూల మొక్కను అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. రామకృష్ణ శేష జీవితం ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు కలగాలని ఆ ఆంజనేయస్వామి ని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## గ్రామపంచాయతీ నిధులతో బోర్ల ఏర్పాటు పనులకు శ్రీకారం

**-సర్పంచ్ పావని నరేందర్ గౌడ్**



**పాపన్నపేట, జూలై 31:(తెలంగాణ పత్రిక)**

ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించి గ్రామంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సంకల్పంతో పాపన్నపేట గ్రామపంచాయతీ మరో అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గ్రామపంచాయతీ నిధులతో సర్పంచ్ పావని నరేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో వార్డు సభ్యుల సహకారంతో శుక్రవారం మంచినీటి బోర్ల ఏర్పాటు పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం పనులు జరుగుతున్న వార్డులతో పాటు మిగిలిన అన్ని వార్డులో దశలవారీగా బోర్ల ఏర్పాటు చర్యలు తీసుకుంటామని సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ తెలిపారు. ప్రజా సంక్షేమమే మా ప్రథమ కర్తవ్యం.. ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీరు అందే వరకు మా కృషి నిరంతరం కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ , ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, యువకులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సకాలంలో రక్తాన్ని అందజేసి మానవత్వాన్ని చాటిన ఆర్ యస్ఐ సాయి ప్రసన్న



**కామారెడ్డి, జులై 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను ఆపరేషన్ నిమిత్తమై ఇందిర(22) మహిళకు ఓ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావలసిన రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో వెంటనే స్పందించి రిజర్వడ్ యస్ఐ సాయి ప్రసన్న ను సంప్రదించడంతో వెంటనే స్పందించి ఓ నెగటివ్ రక్తాన్ని రెయిన్బో రక్తనిధి కేంద్రంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రజలను రక్షించే ఎస్సైగా ఉంటూనే మహిళ ప్రాణాలను కాపాడడం కోసం రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన సాయి ప్రసన్నకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సైఫ్,బట్టు భరద్వాజ్ లు పాల్గొన్నారు.

## చాముండేశ్వరి ఆలయానికి 18 వేలు విరాళం అందజేత



**కామారెడ్డి ,జులై 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాదోమకొండ చాముండేశ్వరి ఆలయంలో సాలగ్రామ నిర్మాణానికి గ్రామానికి చెందిన అందే గణేష్ శుక్రవారం రూపాయల 18 వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా శాలువాతో వారి కుటుంబ సభ్యులను ఆలయ కమిటీ తరఫున శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు అనంతరెడ్డి, దోమకొండ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు బత్తిని సిద్ధ రాములు, ఆలయ అర్చకులు బావి శరత్చంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయం ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానం

**- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**జగిత్యాల, జూలై 31(తెలంగాణ పత్రిక):**

జగిత్యాల జిల్లా ధరూర్ క్యాంప్ లోని పాత ఎస్పీ కార్యాలయ భవనంలో తాత్కాలిక ప్రాంగణంలో కేంద్రీయ విద్యాలయం 2026-27 విద్యా సంవత్సరానికి బాలవాటిక-1 (నర్సరీ) నుంచి ఐదవ తరగతి వరకు ప్రవేశాల కోసం ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లలను కేంద్రీయ విద్యాలయంలో చేర్పించేందుకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. దరఖాస్తుల స్వీకరణ ఆగస్టు 1, 2026 నుంచి ప్రారంభమై ఆగస్టు 14, 2026 వరకు కొనసాగుతుందని ప్రతి రోజూ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2.40




గంటల వరకు దరఖాస్తులను స్వీకరిస్తారని తెలిపారు. ధరఖాస్తులను పూర్తిగా పూరించి అవసరమైన ధ్రువపత్రాలతో కలిసి కేంద్రీయ విద్యాలయం చలిగాల్ తాత్కాలిక క్యాంపస్ (పాత ఎస్పీ కార్యాలయ భవనం ధరూర్ క్యాంప్ జగిత్యాల) చిరునామాలో సమర్పించాలని సూచించారు. ప్రవేశాలు బాలవాటిక -1 బాలవాటిక -2 బాలవాటిక -3 ఒకటవ తరగతి రెండవ తరగతి మూడవ తరగతి నాల్గవ తరగతి ఐదవ తరగతుల ఖాళీలకు మాత్రమే నిర్వహించబడతాయని తెలిపారు. దరఖాస్తుతో పాటు విద్యార్థి జనన ధృవీకరణ పత్రం ఆధార్ కార్డు కుల ధృవీకరణ పత్రం (వర్తిస్తే) రేషన్ కార్డు బీపీఎల్ ఆదాయ ధృవీకరణ పత్రం (వర్తిస్తే) రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సేవా ధృవీకరణ పత్రం బదిలీ వివరాలు అలాగే కేంద్రీయ విద్యాలయం ప్రవేశ మార్గదర్శకాల ప్రకారం అవసరమైన ఇతర పత్రాలను తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం కేంద్రియ విద్యాలయాన్ని సంప్రదించాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి...ఎమ్మెల్యే బిఎల్ఆర్







**-విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసి ఆహార నాణ్యతను పరిశీలించిన ఎమ్మెల్యే**

**మిర్యాలగూడ ప్రతినిధి//జూలై 31:(తెలంగాణ పత్రిక):-**

మిర్యాలగూడ పట్టణంలోని సాంఘిక సంక్షేమ ఎస్సీ బాలుల గురుకుల పాఠశాలను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ పాఠశాల స్పెషల్ ఆఫీసర్‌తో కలిసి పాఠశాలలోని విద్యా బోధన, మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ఆప్యాయంగా మమేకమైన ఎమ్మెల్యే వారి విద్యాభ్యాసం, ఎదురవుతున్న సమస్యలు, పాఠశాలలో అందిస్తున్న ఆహార నాణ్యత, ఫుడ్ మెనూ తదితర అంశాలపై స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, వారికి అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యానికి పలు సూచనలు చేస్తూ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన పోషకాహారంతో కూడిన భోజనాన్ని ప్రతిరోజూ అందించాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. మంచి విద్యతో జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య, మెరుగైన వసతుల కల్పనకు నిరంతరం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో నీట మునిగిన వరి పొలాలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి రాజు

**కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 31.**

కోటగిరి మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నీట మునిగిన వరి పొలాలను కోటగిరి మండల వ్యవసాయ అధికారి రాజు క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంట పరిస్థితిని తెలుసుకుని, నష్టాన్ని తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా



రైతులకు క్రింది సూచనలు చేశారు. నీట మునిగిన వరి పంట పునరుద్ధరణకు రైతులకు సూచనలు చేస్తూ భారీ వర్షాల వల్ల వరి పొలాలు నీటిలో మునిగిన పరిస్థితుల్లో రైతులు ఈ క్రింది యాజమాన్య పద్ధతులను పాటించాలన్నారు. పొలంలో నిల్వ నీటిని వీలైనంత త్వరగా బయటకు పంపాలని తెలిపారు. వరి మొక్కలు ఎక్కువసేపు నీటిలో మునిగితే వేర్లకు ఆక్సిజన్ అందక పంట దెబ్బతింటుందన్నారు. నీరు తగ్గిన తర్వాత 2--3 రోజుల పాటు పంటను పరిశీలించలన్నారు. పూర్తిగా ఎండిపోయిన లేదా కుళ్లిపోయిన మొక్కలను గుర్తించాలని రైతులకు సలహాలు సూచనలను చేశారు. తక్షణమే యూరియా లేదా ఇతర ఎరువులు వేయవద్దు. మొక్కలు కోలుకున్న తర్వాత మాత్రమే వ్యవసాయ అధికారుల సూచన మేరకు ఎరువులు వేయలన్నారు. పొలంలో బురద తగ్గిన తర్వాత తేలికపాటి కలుపు తొలగింపు లేదా గాలి ప్రసరణకు అనుకూలంగా చర్యలు తీసుకోండి అన్నారు. దీంతో వేర్ల ఎదుగుదల మెరుగుపడుతుందన్నారు. ఆకులు పసుపు రంగులోకి మారితే, 2% యూరియా ద్రావణం లేదా 19:19:19 నీటిలో కరిగే ఎరువును వ్యవసాయ శాఖ సిఫార్సుల మేరకు ఆకులపై పిచికారీ చేయండి అని తెలిపారు. తెగుళ్లు, పురుగుల ఉధృతి కోసం నిరంతరం పరిశీలించాలన్నారు. ముఖ్యంగా బ్యాక్టీరి యల్ లీఫ్ బ్లైట్, కాండం తొలిచే పురుగు వంటి సమస్యలు కనిపిస్తే వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించి సిఫార్సు చేసిన మందులనే వాడండి. అని తెలిపారు. పూర్తిగా దెబ్బతిన్న ఖాళీ ప్రాంతాల్లో, అవసరమైతే అదే వయస్సు గల ఆరోగ్యకరమైన వరి మొక్కలతో గ్యాప్ ఫిల్లింగ్ చేసుకోవాలన్నారు. నీరు పూర్తిగా తగ్గి పంట సాధారణ స్థితికి వచ్చిన తర్వాత మాత్రమే ఎరువులు పురుగు మందులను సిఫార్సుల ప్రకారం ఉపయోగించాలన్నారు. రైతులు వాతావరణ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వ్యవసాయ పనులను నిర్వహించాలని, పంటల్లో పోషక లోపాలు లేదా ఇతర సమస్యలు గమనించిన వెంటనే సమీప వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)లకు మండల వ్యవసాయ అధికారులకు (ఏంఏఓ)లకు సంప్రదించాలని సూచించారు. వ్యవసాయ మండలాధికారి రాజు వెంట రైతు సంతోష్ తదితరులు ఉన్నారు.

# ధని గ్రామంలో విద్యుత్ సమస్యపై గ్రామస్తుల ఆందోళన

**-తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి జూలై 31 (తెలంగాణ పత్రిక)**

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల్ ధని గ్రామంలో గత కొన్ని నెలలుగా విద్యుత్ సమస్య తీవ్రంగా కొనసాగుతోంది. లక్ష్మీపూర్--ధని 11 కేవీ విద్యుత్ లైన్‌కు అనుసంధానం కావడంతో తరచూ విద్యుత్ అంతరాయాలు ఏర్పడి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించి ధని గ్రామానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని గ్రామస్తులు విద్యుత్ శాఖ



అధికారులను కోరుతున్నారు. ఈ విషయంపై స్పందించిన విద్యుత్ శాఖ అధికారి శివ మాట్లాడుతూ, సబ్‌స్టేషన్‌లో సాంకేతిక సమస్యలు ఉన్నాయని తెలిపారు. అలాగే ధని గ్రామానికి సంబంధించిన లైన్‌మెన్, లక్ష్మీపూర్‌కు సంబంధించిన లైన్‌మెన్ వేర్వేరుగా ఉండటంతో సమన్వయం లోపిస్తోందని, ముఖ్యంగా లక్ష్మీపూర్‌కు చెందిన లైన్‌మెన్ స్పందించకపోవడం వల్ల తమపై అదనపు ఒత్తిడి పడుతోందని చెప్పారు. సమస్యను త్వరలోనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల ప్రతిభ

**-అభినందించిన ప్రిన్సిపల్ డాక్టర్ సి శోభారాణి**



**కామారెడ్డి, జూలై 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా సదాశివానగర్ మండల్ మరకలు గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల. మై భారత్ పోర్టల్ ఆధ్వర్యంలో. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల లో భాగంగా నిర్వహించిన. కామారెడ్డి జిల్లా స్థాయి పోటీలలో కళాశాల విద్యార్థినులు విశిష్ట ప్రతిభ కనబరిచి.బహుమతులు సాధించారు.డ్యాన్స్ లో శ్రావ్య అండ్ గ్రూప్ ప్రథమ బహుమతి,నినాద రచన లో కె. మానస ద్వితీయ బహుమతి, భార్గవి తృతీయ బహుమతి కవితా రచన లో ప్రశర్ష ద్వితీయ బహుమతి, వక్తృత్వ పోటీ లో రాజ భవాని -- ద్వితీయ బహుమతి, గాన పోటీ లో కె. సుప్రియ తృతీయ బహుమతి లు సాధించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. శోభారాణి విజేతలను అభినందించి, ఇలాంటి పోటీలలో మరింత ఉత్సాహంగా పాల్గొని. కళాశాలకు మరిన్ని విజయాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్. కృష్ణవేణి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ చంద్రకళ సభ్యులు మౌనిక, యువరాణి, కృష్ణవేణి అలాగే కళాశాల అధ్యాపకులు విజేతలను అభినందిస్తూ వారి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

## బోనాల పండుగకు ముందే కింది బస్తీ రహదారిని వెంటనే బాగు చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి



**మేడ్చల్ జులై 31 తెలంగాణ పత్రిక**

మేడ్చల్ కింది బస్తీలోని శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి బోనాల పండుగ ఆగస్టు 6న అత్యంత వైభవంగా జరగనున్న నేపథ్యంలో, ఫిష్ మార్కెట్ నుంచి నల్లపోచమ్మ ఆలయం వరకు ఉన్న రహదారిని వెంటనే బాగు చేయాలని ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, కాలనీ ప్రజలు, స్థానిక కౌన్సిలర్ అంజనయ్య మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.మురుగు కాలువ నిర్మాణ పనుల కోసం మున్సిపల్ అధికారులు ఇటీవల పెద్ద పైప్‌లైన్ వేసినప్పటికీ, అనంతరం రహదారిని పునరుద్ధరించకపోవడంతో ప్రస్తుతం ఎత్తుపల్లాలుగా మారిందని తెలిపారు. దీంతో ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. బోనాల పండుగకు వేలాది మంది భక్తులు ఆలయానికి వచ్చే అవకాశం ఉన్నందున, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఫిష్ మార్కెట్ నుంచి నల్లపోచమ్మ ఆలయం వరకు తాత్కాలికంగా మట్టి రోడ్డు వేసి చదును చేయడంతో పాటు, శాశ్వతంగా సి.సి. రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని వారు మున్సిపల్ కమిషనర్‌ను ముదిరాజ్ సంఘం నాయకులు కోరారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంగం అధ్యక్షులు కే. ఆంజనేయులు తదితరులు పాల్గొనారు.

## గజ్యనాయక్ తాండ మహిళా సర్పంచ్ కు బెదిరింపులు

**-జాతీయ మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేయనున్న గజ్యనాయక తాండ సర్పంచ్**

**కామారెడ్డి, జులై 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని గజ్యనాయక్ తాండ గ్రామంలో మహిళ సర్పంచ్ రావుల వినోద పై బెదిరింపులు, అవమానకర అసభ్యకరమైన మాటల ప్రవర్తన జరిగిందని శుక్రవారం గ్రామపంచాయతీ ముందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యాలయంకు డివిజన్ ఆఫీసర్ డిఎల్పిఓ శ్రీనివాస్, ఎంపీడీవో, ఎంపీఓ అధికారులు విచారణ జరుగుతుండగా 8వ వార్డు సభ్యులు తోకల కిషన్ తనపై దురుసుగా, అసభ్యమైన పదజాలము, బూతులు ఇష్టానుసారంగా మాట్లాడుతూ అసభ్యకరంగా ప్రవర్తించారని, అతనికి మరో మిగతా 2, 4, 5, 6, 7, 9, 10 వార్డు సభ్యులు వత్తాసు పలకారని సర్పంచ్ రావుల వినోద ఆరోపించారు. ఈ ఘటనతో తన వ్యక్తిగత గౌరవం దెబ్బతిందని, ఎన్నికైన ప్రజా ప్రతినిధిగా విధులు నిర్వర్తించడంలో అడ్డంకులు ఏర్పడుతున్నాయని, లేనిపోని ఆరోపణలు చేశారని ఆమె తెలిపారు. ఈ విషయమై కామారెడ్డి జిల్లా ఎస్పీకి లిఖిత పూర్వక ఫిర్యాదు సమర్పిస్తానని తెలిపారు. తనను ఓర్వలేక ఇలా కక్ష సాధింపు చర్యలతో మానసికంగా ఇబ్బందికి గురి చేస్తున్నారు ఆరోపించారు. ప్రజా ప్రతినిధిగా తనకు రాజ్యాంగ పరిరక్షణలు ఉన్నాయని పేర్కొంటూ, ఈ ఘటనపై జాతీయ మహిళ కమిషన్ ను ఆశ్రయిస్తానట్లు తెలిపారు. డివిజన్, మండల అధికారులు ఉండగా అలా దురుసుగా ప్రవర్తించడం అసభ్య పదజాలం ఉపయోగించడం పట్ల గ్రామస్థాయిలో ప్రజా ప్రతినిధుల మధ్య ఉద్రిక్తతలు చోటు చేసుకోవడం జరిగిందన్నారు.స్థానిక ప్రజలకు ఏలాంటి అవినీతి లేకుండా పాలన అందిస్తున్నామని, ఏదో అవినీతి జరిగినట్టు ప్రచారం చేయడం సరికాదన్నారు.

# హైదరాబాద్--సిద్దిపేట--కరీంనగర్ రహదారిపై భద్రతా చర్యలు చేపట్టాలి

**- ఆర్ అండ్ బీ చీఫ్ ఇంజనీర్‌కు బీఎస్పీ నేతల వినతి**

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, జూలై 31(తెలంగాణ పత్రిక):

హైదరాబాద్--సిద్ది పేట--కరీంనగర్ రాష్ట్ర రహదారి (స్టేట్ హైవే--1)పై పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తక్షణ భద్రతా చర్యలు చేపట్టాలని బహుజన సమాజ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రోడ్లు, భవనాల శాఖ ఎమర్జింగ్ / లెఫ్ట్ వింగ్ ఎక్స్‌ట్రీమిజం, రైల్వే సేఫ్టీ వర్క్స్, పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్, ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్ట్‌ల చీఫ్ ఇంజనీర్ వనజకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాము శేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడపట్ల ఈశ్వర్ ఆదేశాల మేరకు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి ఆధ్వర్యంలో ఈ వినతిపత్రాన్ని



అందజేశారు. బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి మాట్లాడుతూ, హైదరాబాద్ నుంచి కరీంనగర్ వరకు సుమారు 80 కిలోమీటర్ల మేర ఉన్న ఈ రహదారి హెచ్‌కేఆర్ రోడ్‌వేస్ లిమిటెడ్ నిర్వహణలో ఉందని చెప్పారు. అనేక ప్రాంతాల్లో రహదారి భద్రతా ప్రమాణాలు సరిగా అమలు కావడం లేదని పేర్కొన్నారు. రిఫ్లెక్టివ్ స్టడ్స్, లేన్ మార్కింగ్స్, ఎడ్జ్ లైన్స్, క్యాట్ ఐస్, హెచ్చరిక బోర్డులు, వేగ నియంత్రణ సూచికలు, రంబుల్ స్ట్రిప్స్, క్రాష్ బ్యారియర్లు వంటి కీలక భద్రతా ఏర్పాట్లు లేకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం అవసరమైన ప్రాంతాల్లో స్ట్రీట్ లైటింగ్, రిఫ్లెక్టివ్ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు రహదారి భద్రతా చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ పంగ బాబు, సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు పుల్లూరు ఉమేశ్, జిల్లా కోశాధికారి మైల తిరుపతి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన సేవలే పోలీసుల లక్ష్యం: డీఎస్పీ

మునగాల, జూలై 31, తెలంగాణ పత్రిక

మునగాల పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం వార్షిక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ ఎస్‌డీపీఓ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి తనిఖీలు చేపట్టారు. కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మునగాల సీఐతో కలిసి పోలీస్‌స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి, సిబ్బందితో సమావేశమై విధి నిర్వహణపై పలు కీలక సూచనలు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. పోలీస్‌స్టేషన్‌లోని సీసీటీవీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, నిఘా సేకరణతో పాటు నేరాల నివారణ, ఛేదనకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి సోమవారం సంబంధిత అధికారులు తప్పనిసరిగా పోలీస్‌స్టేషన్‌లో



అందుబాటులో ఉండి ప్రజల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల్లో చట్టాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూనే శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. సమాజానికి నాణ్యమైన పోలీసు సేవలు అందించడం, శాంతిభద్రతలను పరిరక్షించడం ప్రతి పోలీసు అధికారి బాధ్యత అని తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లోని అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, పేదల్లో పేదవారికి సైతం న్యాయం అందించడమే అత్యున్నత ప్రజాసేవ అని అన్నారు. ఆస్తి సంబంధిత నేరాలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులు, నిర్వహణ, ఇతర పరిపాలనా అంశాలను పరిశీలించి సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలు అందించారు. ఈ కార్యక్రమంలో కోదాడ డీఎస్పీ, మునగాల సీఐ రామకృష్ణ రెడ్డి, ఎస్ఐ సంజీవ రెడ్డి, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మోకాళ్ల లోతు వాగు దాటి.. గిరిజన గూడెంలోకి శ్రీహరి రావు

**-ఇల్లు కోల్పోయిన బాధితురాలిని పరామర్శించి.11ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి హామీ**

నిర్మల్ జిల్లా ప్రతినిధి జులై 31 (తెలంగాణ పత్రిక)

మామడ మండలం తోటిగూడ గ్రామపంచాయతీ పరిధిలోని మల్కాపూర్ ఆదివాసీ గిరిజన గూడెం.. అక్కడికి చేరుకోవాలంటే వాహనాలు వెళ్లవు. వాగులు, ఒర్రెలు దాటి దాదాపు ఐదు కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించాల్సిందే. అనారోగ్యం వచ్చినా.. అత్యవసరం వచ్చినా ఆ గూడెం ప్రజలు ప్రపంచానికి దూరంగా ఒంటరిగానే జీవనం సాగిస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గిరిజన మహిళ సీడం గంగుబాయి ఇల్లు కూలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి కూచాడి శ్రీహరి రావు శుక్రవారం ఎలాంటి హడావుడి లేకుండా కాలినడకన బయలుదేరి,మోకాళ్ల లోతు వాగులు, ఒర్రెలను దాటి మల్కాపూర్ గూడెంకు చేరుకున్నారు. ఇల్లు కోల్పోయిన గంగుబాయిని పరామర్శించి ధైర్యం చెప్పారు. గూడెంలోని 11 ఆదివాసీ గిరిజన




కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, గూడెంలో త్రీఫేస్ విద్యుత్తు కోసం జిల్లా కలెక్టర్, విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. శ్రీహరి రావును చూసిన గూడెం ప్రజలు భావోద్వేగానికి గురయ్యారు.ఇప్పటివరకు మా గూడెం వైపు ఏ నాయకుడు కూడా రాలేదని ఇంత కష్టపడి మమ్మల్ని చూసేందుకు వచ్చిన మొదటి నాయకుడు మీరు'' అంటూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోటి గూడ సర్పంచ్ మోతీబాయి భీమ్రావు, గాయిద్ పల్లి సర్పంచ్ రాథోడ్ సోనియా,



వాస్తాపూర్ సర్పంచ్ భూమ్ రెడ్డి, మొండిగుట్ట సర్పంచ్ భీమేష్, మాజీ ఎంపీపీ జై సింగ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాథోడ్ సంతోష్ తో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నంగునూరు ఎంపీడీవో లక్ష్మప్పకు పదవీ విరమణ సన్మానం



నంగునూరు, జూలై 31(తెలంగాణ పత్రిక):

సిద్ది పేట జిల్లా నంగునూరు మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) లక్ష్మప్ప పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం సిద్ది పేటలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో వీడ్కోలు, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై లక్ష్మప్పను శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ లక్ష్మప్ప తన ఉద్యోగ జీవితమంతా క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావంతో విధులు నిర్వహించారని కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో, మండల అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ఆయన విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతూ, సహోద్యోగులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ ఆదర్శ అధికారిగా గుర్తింపు పొందారని తెలిపారు. అనంతరం లక్ష్మప్ప మాట్లాడుతూ తన ఉద్యోగ జీవితంలో సహకరించిన ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, సహోద్యోగులు, మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సేవలో పనిచేసిన ప్రతి క్షణం తనకు సంతృప్తినిచ్చిందని, పదవీ విరమణ అనంతరం కూడా సామాజిక సేవలో భాగస్వామ్యం అవుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని లక్ష్మప్పకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా పదవీ విరమణ జీవితం గడపాలని ఆకాంక్షించారు.

## దళితులు బీసీలు గిరిజనుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఫారెస్ట్ అధికారులపై కలెక్టర్ ఎమ్మెల్యేలు చర్యలు తీసుకోవాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్**



కామారెడ్డి ,జూలై 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రశ్నించిన వారిపై ఎదురుదాడికి దిగడం ఏంటనీ, గిరిజన రైతులను పురుగుల మందు తాగి ఆత్మహత్యలు చేసుకుంటే భూములు వస్తాయని ప్రోత్సహించింది ఫారెస్ట్ అధికారులేనని దాన్ని ప్రశ్నించిన సిపిఎం నాయకులపై విధులకు ఆటంకం కలిగించారనడం హాస్యాస్పదంగా ఉందన్నారు కామారెడ్డి జిల్లాలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ బీదర్ రైతులకు సంబంధించి భూముల విషయంలో ఫారెస్ట్ అధికారులు వారి శత్రువులుగా చూడడం మానుకోవాలని అన్నారు ఈ పోటు భూముల సమస్య జిల్లా మొత్తం ప్రధానంగా ఫారెస్ట్ ఆనుకొని ఉన్న మండలాల్లో ఎక్కువగా ఉందని తెలిపారు జిల్లా రెవిన్యూ అధికారులు వెంటనే స్పందించి ఫారెస్ట్ అధికారులకు భవనాలకు ఇచ్చిన స్థలాలను స్వాధిపరుచుకోవాలని డిమాండ్ చేశారు రాజంపేట , మాచారెడ్డి ,గాంధారి, లింగంపేట్, మండలాలలోని తండాలు గ్రామాలలో ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్లను సైతం ఫారెస్ట్ అధికారులు వేయకుండా అడ్డుకున్నారని, ఇందిరమ్మ ఇండ్లను సైతం ఇవ్వకుండా అడ్డుకుంటూ అభివృద్ధి నిరోధకులుగా మారిన ఫారెస్ట్ అధికారులపై కేసులు నమోదు చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు అక్రమార్కులతో చేతులు కలిపి అడవి సంపదను కలపను అమ్ముకుంటూ ఈ వ్యాపారానికి అడ్డుగా గిరిజనులు రైతులు పొట్టకూటికోసం అడవి లో ఉండే మర్రి పండ్లు వీటికోసం తరచూ వెళు తున్న గిరిజనులు అడ్డుగా ఉన్నారని వారిపై అక్రమ కేసులు పెడుతూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు ఇప్పటికైనా తమ తీరును మార్చు కోవాలని అన్నారు లేదా బహిరంగ చర్చకు సిద్ధం కావాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొత్త నర్సింలు ముదాం అరుణ్ పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి



రాజేంద్రనగర్ ప్రతినిధి జులై 31 తెలంగాణ పత్రిక.

వన మహోత్సవం లో భాగంగా శుక్రవారం నాడు చౌదరిగుడా గ్రామంలో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి మొక్కల పంపిణీ చేశారు. ఇంటి వద్ద ఉన్న ఖాళీ స్థలాల్లో తప్పకుండా మొక్కలు నాటి వాటిని సంరక్షణ చేయాలని గ్రామ ప్రజలకు గ్రామ ఉప సర్పంచ్ సంతపురి ప్రేమ్ రాజ్ సూచించారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్చలం లక్ష్మిలింగం వార్డు సభ్యులు మామిళ్ళ సబిత, బక్క సుజాత,బక్క రాజు,మోహన్ రావు,గ్రామస్తులు సుధాకర్,మల్లేష్ పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం అధ్యక్షుడికి సన్మానం



కామారెడ్డి, జులై 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడిగా ఎన్నికైన అందే గణేష్ ను శుక్రవారం మాజీ జెడ్పీటిసి సభ్యులు తీగల తిరుమల గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, సీనియర్ నాయకులు అండెం శంకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు బత్తిని సిద్ధ రాములు, పార్టీ పట్టణ అధ్యక్షుడు సీతారాం మదు, నాయకులు, అబ్రబోయిన స్వామి,చంద్ర రెడ్డి, నయీమ్ తదితరులున్నారు.

## విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలి

-ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

- మల్క కొమరయ్య, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ



నంగునూరు, జూలై 31(తెలంగాణ పత్రిక):

రాష్ట్రంలో విద్యారంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య స్పందించారు. విద్యారంగం కోసం ప్రభుత్వం చేస్తున్న పనుల గురించి చెప్పడం కంటే, ఇప్పటికే కొనసాగుతున్న సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించడం పైనా దృష్టి సారించాలని సూచించారు. శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మల్క కొమరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాశాఖకు సంబంధించిన అనేక సమస్యలు నెలల తరబడి, కొన్ని సందర్భాల్లో సంవత్సరాలుగా పెండింగ్‌లో పెడుతున్నారని తెలిపారు. వాటి పరిష్కారానికి ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులు, విద్యాశాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో చాలా వరకు ఇప్పటికీ అమలు కాలేదని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ఐదు డీఏలు (డియర్‌నెస్ అలవెన్స్‌లు) పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. వాటి విడుదలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయడం లేదన్నారు. కొత్త పీఆర్సీ (వేతన సవరణ సంఘం) ఏర్పాటు, అమలు విషయంలో కూడా ప్రభుత్వం మౌనం పాటిస్తోందని విమర్శించారు. పెరుగుతున్న జీవన వ్యయాల నేపథ్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. అయినా ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. జీఓ 317 కారణంగా వేలాది మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ స్వస్థలాలకు దూరంగా పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. జీఓ 317 బాధితులకు న్యాయం చేస్తామని ప్రభుత్వం పలుమార్లు ప్రకటించిందన్నారు. అయినా ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. బదిలీలు, స్థానికత, కేటాయింపులకు సంబంధించిన సమస్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని పేర్కొన్నారు. విద్యాశాఖలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్యార్థుల అభ్యసన ప్రమాణాల మెరుగుదల, పాఠశాలల నిర్వహణ, పరిపాలనా వ్యవహారాల వంటి అనేక కీలక అంశాలు తగిన ప్రాధాన్యత పొందడం లేదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చేపడుతున్న చర్యలు ఆశించిన స్థాయిలో ఫలితాలు ఇవ్వాలంటే విద్యా శాఖపై పూర్తిస్థాయి దృష్టి అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్దనే విద్యాశాఖ బాధ్యతలు ఉండటంతో శాఖకు సంబంధించిన అనేక అంశాలు సకాలంలో పరిష్కారం కావడం లేదని కొమరయ్య అభిప్రాయపడ్డారు. విద్యారంగం వంటి కీలక రంగానికి ప్రత్యేకంగా పూర్తి సమయం కేటాయించే మంత్రిని నియమించడం ద్వారా మాత్రమే సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయాలంటే ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని కోరారు. పీఆర్సీపై స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. జీఓ 317 బాధితులకు తక్షణ న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యాశాఖలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి, ప్రత్యేక మంత్రిని నియమించడం ద్వారా విద్యారంగానికి కొత్త దిశానిర్దేశం చేయాలని మల్క కొమరయ్య కోరారు.

## శంషాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వృద్ధుడి మృతి

రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 31 తెలంగాణ పత్రిక.



శంషాబాద్ పట్టణంలోని ఉందా నగర్ రైల్వే స్టేషన్ వద్ద 55 నుండి 60 సంవత్సరాల వయసు గల గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం లభ్యమైనట్లు ఆర్జిఐఏ పోలీసులు తెలిపారు. మృతి చెందిన వృద్ధుడి వివరాలు తెలిస్తే శంషాబాద్ ఆర్జిఐఏ పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తును ప్రారంభించారు.

# 34 ఏళ్ల సేవలకు ఘన వీడ్కోలు

-పాలిటెక్నిక్ కళాశాల ప్రధానాచార్యుడు అలుగోజు గోవర్ధన్ ఉద్యోగ విరమణ

నంగునూరు, జూలై 31(తెలంగాణ పత్రిక):

రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు అలుగోజు గోవర్ధన్ ఉద్యోగ విరమణ సన్మాన సభ శుక్రవారం నిర్వహించారు. కంప్యూటర్ సైన్స్ విభాగం అధిపతి అభినవ్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. సుమారు 34 సంవత్సరాల పాటు సాంకేతిక విద్యాశాఖలో అంకిత భావంతో సేవలందించిన గోవర్ధన్‌ను కళాశాల సిబ్బంది, విద్యార్థులు, సాంకేతిక విద్యాశాఖ అధికారులు ఘనంగా సత్కరించి భావోద్వేగపూర్వకంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దూరదృష్టి, సేవాతత్పరత, క్రమశిక్షణతో కళాశాల అభివృద్ధికి విశేష కృషి చేసిన గోవర్ధన్ ఉత్తమ ప్రధానాచార్యుడిగా



గుర్తింపు పొందారని కొనియాడారు. విద్యార్థుల విద్యా ప్రగతి, కళాశాల అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ పాలిటెక్నిక్ ల ప్రధానాచార్యులు కృష్ణారావు, శ్రీరామ్ కుమార్, వినయ్ కుమార్, శోభారాణి, పి. శ్రీనివాస్, శ్రీదేవి, స్నేహ లత హాజరై ఉద్యోగ విరమణ పొందుతున్న గోవర్ధన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. విశ్రాంత ప్రధానాచార్యులు బి.రాజగోపాల్, అప్పారావు, రామ్ ప్రసాద్, ఖైరి ప్రభాకర్, రామ్ మోహన్ రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొని ఆయన సేవలను ప్రశంసించారు. కంప్యూటర్ ఇంజనీరింగ్ విభాగాధిపతి అభినవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు షెహబాజ్, పాతూరి శ్రీనివాస రెడ్డి, రాజు, రామకృష్ణ, ఏఓ రాజేశ్ తో పాటు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం కళాశాల సిబ్బంది, విద్యార్థులు గోవర్ధన్‌ను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేసి వీడ్కోలు పలికారు.

# ఫీజు బకాయి.. బిజెపి లడాయి

-బీజేవైఎం మండల అధ్యక్షుడు కేరూరి జగదీష్

పాపన్నపేట, జూలై 31 :(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో శుక్రవారం ముఖాముఖి కార్యక్రమాన్ని బిజెవైఎం మండల అధ్యక్షుడు కేరూరి జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందవలసిన ఫీజు రియంబర్స్మెంట్ ఉపకార వేతనాల బకాయిలను గత నాలుగు సంవత్సరాలుగా విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు రూ 5,000 రెండో సంవత్సరం విద్యార్థులకు రూ 6500 చొప్పున మొత్తం రూ 11,500 చెల్లించాల్సి ఉన్నప్పటికీ ఇప్పటికీ అందలేదని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు వెళ్లాల్సిన ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాల బకాయిలు భారీగా



పేరుకుపోయాయని,వాటిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల నుంచి బకాయిల వివరాలను సేకరించి, వాటిని ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా అందజేస్తామని తెలిపారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం బిజెపి ఎల్లప్పుడు అండగా ఉంటుందని, ప్రభుత్వం వెంటనే బకాయిలను విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అలాగే విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించి ఫీజు




రియంబర్స్మెంట్ ఉపకార వేతనాలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు బి.కొండ రాములు, మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారి, ప్రధాన కార్యదర్శులు గొల్ల నాగభూషణం, లక్ష్మణరావు, ఉపాధ్యక్షుడు బొక్కల భాగేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు వడ్ల భాగేష్, పాపన్నపేట టౌన్ అధ్యక్షుడు సుంకరి కిష్టయ్య, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి చేవుల శ్రావణ్, బీజేవైఎం నాయకులు నరేష్, దుర్గ ప్రసాద్, ఏబీవీపీ నాయకులు సంతోష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు

## కశింబాబా దర్గా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ జెడ్పీటీసీ సాయిపేట శ్రీనివాస్

మేడ్చల్ జూలై 31 తెలంగాణ పత్రిక

కశింబాబా దర్గా ఉర్సు ఉత్సవాల్లో మేడ్చల్ మాజీ జెడ్పీటీసీ, గుండ్లపోచంపల్లి మాజీ కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “కశింబాబా వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఎల్లప్పుడూ ఉండాలని, గుండ్లపోచంపల్లి 299 డివిజన్ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను” అని అన్నారు. ఈ ఉర్సు ఉత్సవాల్లో స్థానిక



ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ 299 అధ్యక్షుడు కుంద భానుచందర్, లేబర్ సెల్ నాయకుడు సాయిపేట మల్లేష్, యూత్ కాంగ్రెస్ నాయకుడు వద్దే ప్రవీణ్, గుల్బర్గా ముస్లిం పెద్దలు అజాం బాబా, శైఫుల్ బాబా, నాచారం హుసేన్



బాబా, బొల్లారం సయెద్ హతిక్, గుండ్లపోచంపల్లి ముస్లిం నాయకులు అక్బర్ పాషా, షబ్బీర్, జాఫర్, అన్వర్, జావీద్, గౌస్, మొహమ్మద్ సాజిత్, షారుక్తో పాటు అభిమానులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వాలు




-ప్రభుత్వం ప్రకటించిన పథకాల అమలు కోసం ఎంసిపిఐ(యు) పోరాటాలు

-ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం జూలై 31.

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. మియాపూర్, ముజాఫర్ అహ్మద్ నగర్ లో జరిగిన ఎంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ స్థాయి పార్టీ సభ్యుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హైటెక్ హంగులతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన హైదరాబాద్ మహానగరంలో మధ్యతరగతి కాలనీల్లో, పేద ప్రజల మురికివాడల్లో కూడా ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. వర్షాకాలం వస్తే హైదరాబాదు సముద్రమయం కావడం, ట్రాఫిక్ సమస్య, దీర్ఘకాలిక ఇంటి పట్టాల సమస్య, ఇంటి నెంబర్ల సమస్య, ఇళ్ల స్థలాల సమస్య, మౌలిక వసతుల కొరత వంటి సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. ప్రజలను నిలదీసే ఉద్యమాలు లేకనే సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు, తక్షణ ప్రజా పథకాల అమలు కోసం, స్థానిక సమస్యలు, ప్రజల ఆరోగ్యంపై భవిష్యత్తులో ఎంసిపిఐ(యు) ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుందని, వాటిలో ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.దేశానికి విఘాతం కల్పిస్తున్న బిజెపి పాలన ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు ఎన్.చంద్రశేఖర్ దేశ సమైక్యతకు, సమగ్రతకు విఘాతంగా బిజెపి పాలన ఉందని ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు ఎన్.చంద్రశేఖర్ ఆరోపించారు. దేశంలో ప్రజల సొమ్మును ఆదాని, అంబానీలకు కూడబెట్టడమే బిజెపి పాలన అని, లక్షల కోట్ల అప్పులు పెట్టి పేదరికాన్ని పెంచుతున్నారని అన్నారు. మతోన్మాద, మనువాద విధానాలతో ప్రజల ఆలోచనను మారుస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఎంసిపిఐ(యు) తగిన కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఎంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు పల్లె మురళి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్, కుంభం సుకన్య, వి. తుకారాం నాయక్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, జి. మల్లేష్, అంగడి పుష్ప, పి. భాగ్యమ్మ, కర్ర దానయ్య, ఇస్లావత్ దశరథ్ నాయక్,యార్లగడ్డ రాంబాబు, బి.కె. నారాయణ, జి. శివాని, బి. విమల, డి. రంగస్వామి, జి. లలిత, బి. యాదగిరి, ఎస్. రాజు, పి. శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.




# సంస్కారం నేర్పని చదువు ఎందుకు? చదువు అంటే మార్కులేనా

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జిల్లా 31**

చదువుకుంటే బాగుపడతారన్నది ఎవరైనా చెప్పే మాట. గతంలో చదువు కునేవారు మరిప్పుడు చదువు కొంటున్నారు చదువు జీవితాన్ని బాగు చేయాలి. అదే నిజమైన చదువు. ఇప్పటి చదువులు జీవితానికి పనికొస్తున్నాయా? అంటే సందేహమే మనం ఇప్పుడు పాఠాలు మాత్రమే చదువుతున్నాం గొప్పగా మార్కులు సాధిస్తున్నాం.దీనివల్ల ఉద్యోగాలు, డబ్బులొస్తున్నాయి. జీవితం సౌకర్యవంతంగా నడిచిపోతోంది.అయితే మనకు తెలియని ఎన్నో సమస్యలు పెరిగిపోతు న్నాయి. ఇది ఎవరికీ ప ట్టడం లేదు. ఇప్పటికే ప రిస్థితులు చేయి దాటు తున్నాయి. మరి కొంతకా లానికి సమస్యలు మరింత గా పెరిగే పరిస్థితులు కని పిస్తున్నాయి.గతంలో చదువు కార్పొరేట్ స్కూ ళ్ల ప్రవేశించని కాలమది ఎవరైనా వీధి బళ్ళో చదు వుకునేవారు. జీతాలు లేకున్నా పంతుళ్ళు చక్కగా చెప్పేవారు. విద్యార్థులు హాయిగా చదివేవారు. సాయంత్రం వేళల్లో ఆటలుండేవి. హోంవర్కుల ఒత్తిడి లేని కాలమది. బిడ్డలకు పాఠాలు వంట బడితే చాలని తల్లిదండ్రులు భావించేవారు.అయ్య వారికి కోపం వస్తే బెత్తం లేసేది. ఒంటిమీద వాత పడేది. ఇంటికెళ్లి చెబితే ఇంట్లో వాళ్లే ఇంకో రెండు కొట్టేవాళు ్ళ.గురువులంటే అందరికీ ప్రేమ. వాళ్లు వి ద్యార్థుల జీవితాలను బాగు చేస్తారని నమ్మే వాళ్ళు న్న కాలమది. కొంచెం వెన కబడ్డాడనుకుంటే సాయంత్రం పూట అయ్య వారి ఇంటికెళ్లి చదువుకునే వారు. డబ్బులడిగే రోజులు కావవి. ఇచ్చుకునే స్థోమత అందరికీ ఉండేది కాదు. తమ దగ్గర ఏముంటే అదే ఇచ్చేవాళ్ళు.పంతుళ్ళు మొహమా టంగా తీసుకునేవారు గుమస్తా నుంచి ఐఏఎస్ దాకా అదే బడి. విద్యార్థి శ్రద్ధను బట్టి పురోగతి ఉండేది.చదువు తోపాటు ఏవిద్యార్థయినా ఇంట్లో పని చేయాల్సిందే. అమ్మాయిలు తల్లికి చేదో డు వాదోడుగా ఉండేవా రు.అబ్బాయిలు బజారుకు వెళ్లడం నుంచి అన్ని పనులుచేసేవారు.అప్పట్లో ఇంత ధనం చలామణిలో లేదు. జానా బెత్తె డు జీతాలు అత్తెసరు కూలీలు.వాటితోనే కుటుంబాలు నడిచేవి. గడిచేవి అయినా నీతి నియమాలు తప్పేవారు కాదు. కష్టం చేయడం నామోషికాదు. గర్వం. కష్టం లోనే ఆనందం. అందరి తోకలిసిపంచుకోవడంలో గొప్ప సంతోషం. అదే ఆ కాలపు గొప్ప నీతి, రీతి. ఇందులోనే బంధుప్రీతి. ఆప్యాయతలు కురిసేవి. ఉన్నదాంట్లో స్నేహితులకు చేయూత. జీవితంలోని మాధుర్యం తల్లిదండ్రులతో సహా బిడ్డలకు అందేది.



తల్లిదండ్రుల కష్టం బిడ్డలకు తెలిసేది ఉమ్మ డి కుటుంబాల్లో నాయనమ్మ తాతయ్యలు ఎన్నో చెప్పేవారు. బిడ్డలతో అనుచితంగా ప్రవర్తిస్తే తల్లిదం డ్రులను కోప్పడేవారు కొన్నిసార్లు అన్నదమ్ముల బిడ్డలు ఒకే కుటుంబం గాపెరిగేవారు.'సర్దుకుపోవడం' ఏంటో స్పష్టంగా తెలిసేది. ఒకరి కోసం మరొకరి త్యాగాలుండేవి. దాన్ని గొప్ప బాధ్యతగా భా వించేవారు. ఒకరికి తగ్గినా, మరొకరికి పెరిగినా పొరపొచ్చా లుండేవి కావు.చిన్న పెద్ద గౌరవం అణువణువునా ఉండేది. బిడ్డలకు తెలియకుండానే గొప్ప సంస్కారం అబ్బేది. మరిప్పుడు కార్పొరేట్ స్కూళ్ల జమానా ఎల్కేజీ కే లక్ష రూపాయలు తీసు కునేస్కూళ్లున్నాయి. ఈ ఫీజులు కట్టడానికి తల్లి దండ్రులిద్దరు ఉద్యో గాలు చేయాలి. హడావుడి జీవి తం,నాయనమ్మతాతయ్య లు మచ్చుకైనా లేని కుటుంబాలు. బిడ్డలతో మాట్లాడలేని తల్లిదండ్రుల నిస్సహాయత. యాంత్రిక జీవనం. తల్లిదండ్రుల బిడ్డల మధ్య కొరవడిన ప్రేమానురాగాలు.సౌకర్యాలకే తప్ప అనుబంధాలకు ఆస్కారం లేని జీవితాలు. బంధుప్రీతి అసలే లేదు. చిన్నా, పెద్ద- మంచి చెడ్డ చెప్పగలిగిన తల్లిదండ్రులకు సమయం లేదు. గురువుల గురించి చెప్పే పెద్ద వాళ్లు లేరు గురువులు కోప్పడితే, ఓ దెబ్బ కొడితే ఓదార్చే పెద్దలు లేరు.బిడ్డలను ఎందుకు కొట్టారని ప్రశ్నించే తల్లిదండ్రులే ఎ క్కువ. స్కూలికి వెళ్లడం అంటే మార్కులు తెచ్చు కోవడమే ప్రాతిపదిక. పాఠాలు మనసుకు ఎక్కాయా లేదా అన్నది ఎవరికీ అక్కరలేదు. 95 మార్కు లొస్తే మరి ఆ ఐదు సంగతేమిటనీ ఆడిగే తల్లిదండ్రులే ఎక్కువ, జీవితమెక్కడ. జీవితంలో చదువు ఒక భాగమే. అంతేకానీ చదువే జీవితం కాదు. ఈ విష యం ప్రస్తుత సమాజం మర్చిపోయింది. మార్కు ల గోలలో జీవితం మంట కలిసిపోయింది వ్యక్తిత్వం' నాశనమై పోయింది.తల్లిదం డ్రులు బిడ్డలకు ఇవ్వా ల్సింది మంచిజీవితం.మంచి సంస్కారం. మంచి నడవడిక.




వ్యక్తిత్వం. చదువుల హడావుడిలో ఇవన్నీ వెనకబడి పోయాయి. వ్యవహార జ్ఞానం పూర్తిగా కొరవడింది. బజారు కెళ్ళి కనీసం కూరగాయలు తెచ్చుకోలేని పరిస్థితి తమ పనులు తాము చేసు కోలేని దుస్థితి.బంధువులెవరు, వారి స్థానమేమిటి వారిని ఎలా ఆదరించాలి?ఇవేవీ తల్లిదండ్రులు నేర్పడం లేదు. వాళ్లను ఆహ్వా నించే పరిస్థితి పెద్దలకే లేదు. మార్కులు మాత్రం బాగా ప్రాధాన్యం పొందాయి. మావాడు గొప్ప మెరిట్ 90 మార్కులకు ఎప్పుడూ తగ్గడు. ఇది తల్లిదండ్రుల మెచ్చుకోలు ఇంకా దారుణం.బిడ్డలకు గొప్ప చదువు నేర్పాలని భావించే తల్లిదండ్రులన్నారు. నిజంగా ఇది గొప్ప విషయం. ఆ ధ్యాసలో పడి జీవితాన్ని మరిచి పోయే తల్లిదండ్రులు తయారయ్యారు. కార్పొ రేట్ స్కూళ్లు దీన్నిసొమ్ము చేసుకుంటున్నాయి. బిడ్డ లను చిన్నప్పుడే తీసుకెళ్లి రెసిడెన్షియల్ పాఠశాలల్లో వేస్తున్నారు. భారీగా ఫీజు లు కడుతున్నారు. కార్పొ రేట్ స్కూళ్ళు ఉదయం లేచింది మొదలు రాత్రి వరకు ఒకటే చదువు. మధ్యలో భోజనాలు. ఇదే జీవితం.ఇదేలక్ష్యం.ఇందు లో తల్లిదండ్రుల ప్రేమాను రాగాలు మంట కలిసిపో యాయి. బంధువులెవరో తెలియదు. తమ చదువు కోసం తల్లిదండ్రులు ఎంత కష్టపడుతున్నారో తెలి యదు. గౌరవ మర్యా ద లు తెలియవు. సమాజ జీవితం అసలే తెలియదు. తెలిసిందల్లా బట్టీ పట్టడం.మార్కులుసాధించ డందానికి తల్లి దం డ్రులు మురిసిపోవడం వాళ్లకు ఉద్యోగాలు లభించి లక్ష లు ఆర్జించడం. ఇలా పెరిగిన వాళ్లకు తల్లిదండ్రుల ప్రేమా, కష్టం ఏమీతెలియవు. తెలిసే అవకాశమే లేదు. తల్లిదండ్రులు చేసి నట్లుగానే వృద్ధాప్యంలో వారిని ఆశ్రమాల్లో వేస్తు న్నారు. ఫీజులు కడు తున్నారు. తల్లిదండ్రులు చేసిందే బిడ్డలు చేస్తున్నారు. ఎవరిని తప్పు పట్టాలి,ఎలా తప్పు పట్టాలి ఇదేనా చదువులు నేర్పిన సంస్కారం? ఎలా మారాలో అందరికీ తెలుసు,కానీ ఎవరిలోనూ మార్పు ఆనందం ఎక్కడినుంచి వస్తుంది ఆలోచించండి

# గల్లంతైన వ్యక్తి ఆచూకీ కనుగొనడంలో ప్రజాప్రతినిధులు ప్రభుత్వ యంత్రాంగం ఘోర విఫలం





**-ప్రాణాలు తోడేస్తున్న నిర్లక్ష్యం.. పాలకులకు పట్టింపు లేదా?**
**-చెరువులు,నాలాలు, మ్యాన్‌హోళ్ల వద్ద కనీస జాగ్రత్తలు ఏవీ.**
**-ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకోకుండా.. తూతూ మంత్రంగా**
**-అధికారులు,ప్రజాప్రతినిధుల చర్యలు**
**-అధికారులు,ప్రజాప్రతినిధుల తీరుపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ధ్వజం**

**తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం జులై 31.**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పాలకుల నిర్లక్ష్యానికి, అధికారుల అలసత్వానికి అమాయక ప్రాణాలు బలవుతున్నాయని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి,అల్లఉద్దీన్ పటేల్, మిద్దెల మల్లారెడ్డి,పొట్ల నరేందర్ యదవ్,విజయ్ కుమార్ రెడ్డి,సంగారెడ్డి,జనార్ధన్ గౌడ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమనగర్ రైల్వే అండర్‌పాస్ వద్ద ఉన్న ప్రమాదకరమైన నాలాలో పడి గల్లంతైన వృద్ధుడు బాలయ్య (70) ఆచూకీ ఇంతవరకు లభించకపోవడం ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనమని వారు విమర్శించారు. పాలకుల నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారు.

**నిద్రమత్తులో అధికారులు,ప్రజాప్రతినిధులు .. గాలిలో ప్రాణాలు**

నియోజకవర్గంలో ప్రతి వర్షాకాలం ప్రజలకు ప్రాణసంకటంగా మారుతోందని, మ్యాన్‌హోళ్లు, తెరిచి ఉన్న నాలాల వద్ద కనీస రక్షణ చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి ఘోరాలు జరుగుతున్నాయన్నారు. గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగి, రక్షణ లేక ఒక్కొక్కరుగా ప్రాణాలు కోల్పోయిన విషాదాలు కళ్లముందే ఉన్నప్పటికీ.. స్థానిక ప్రజాప్రతినిధులకు,అధికారులకు కనీసం చీమ కుట్టినట్లయినా లేదు. గతం నుంచి గుణపాఠం నేర్చుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, ఆ దిశగా కనీస ప్రయత్నం చేయడం లేదని వారు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

**ప్రకటనలే తప్ప పనులు లేవు..అంతా తూతూ మంత్రమే**

బాలయ్య గల్లంతైన తర్వాత అధికారులు,ప్రజాప్రతినిధులు, ఘటనా స్థలానికి వచ్చి.. జీహెచ్ఎంసీ, పోలీసు, ఎన్డీఆర్ఎఫ్, హైడ్రా తదితర శాఖల అధికారులతో కలిసి గాలింపు చర్యలు ముమ్మరం చేశామని చెబుతున్న మాటలు కేవలం తూతూ మంత్రంగా మిగిలిపోతున్నాయని వారు ఎద్దేవా చేశారు. ఇంత ప్రభుత్వ యంత్రాంగం ఉండి, ఆధునిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నా.. గల్లంతైన ఒక మనిషి ఆచూకీని 4 రోజులుగా కనుగొనలేని దయనీయ స్థితిలో ప్రభుత్వం, అధికారులు, ఎమ్మెల్యే ఉండటం సిగ్గుచేటన్నారు. ఎప్పుడూ ప్రమాదాలు జరిగిన వెంటనే నాలాల వెంట రెయిలింగ్ ఏర్పాటు చేస్తామని, భద్రతా చర్యలు తీసుకుంటామని ప్రగల్భాలు పలికే ప్రజాప్రతినిధులు.. ఆచరణలో మాత్రం చేతులెత్తేస్తున్నారని దుయ్యబట్టారు. కేవలం ప్రాణాలు పోయినప్పుడు మొక్కుబడిగా పరామర్శించి, ఫొటోలకు ఫోజులిచ్చి వెళ్లే సంస్కృతికి ప్రజాప్రతినిధులు, స్వస్తి పలకాలని హితవు పలికారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు నిద్రమత్తు వీడి తక్షణమే బాలయ్య ఆచూకీ కనుగొనాలని, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో నాలాలు, మ్యాన్‌హోళ్ల వల్ల ఇలాంటి ప్రాణనష్టం జరగకుండా తక్షణమే కట్టుదిట్టమైన శాశ్వత చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.డీ. సలీం,శ్రీనివాస్ రెడ్డి,రాములు,చారి, చందర్ రావు, శభన,అంజి యాదవ్,అనంత రెడ్డి,రాజశేఖర్,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



# విదేశీ విద్యార్థులకు బిగ్ షాక్..

అమెరికాలో ఉన్నత చదువులు పూర్తిచేసి, అక్కడే ఉద్యోగం సాధించాలనుకునే విదేశీ విద్యార్థులకు డోనాల్డ్ ట్రంప్ యంత్రాంగం బిగ్ షాక్ ఇవ్వడానికి సిద్ధమవుతోంది. హెచ్-1బి (ఎ-1దీ) వీసాల నిబంధనల కఠినతరంపై కోర్టులో ఎదురుదెబ్బ తగిలిన తర్వాత, విదేశీ విద్యార్థులు గ్రాడ్యుయేషన్ పూర్తయిన తర్వాత అమెరికాలో పనిచేయడానికి వీలు కల్పించే విధానాలపై కొత్త ఆంక్షలు విధించేందుకు డొనాల్డ్ ట్రంప్ బృందం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. స్థానిక అమెరికన్లకు ఉద్యోగావకాశాలు పెంచడమే లక్ష్యంగా తెస్తున్న ఈ కఠిన నిబంధనల వల్ల అమెరికన్ కంపెనీలు విదేశీ విద్యార్థులను ఉద్యోగాల్లోకి తీసుకోవడానికి వెనుకాడే ప్రమాదముంది. ఇంతకీ ట్రంప్ సర్కార్ తీసుకోబోయే ఆ షాకింగ్ నిర్ణయం ఏంటంటే..అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించి, అక్కడే మంచి ఉద్యోగంలో స్థిరపడాలని కలలు కనే వేలాది మంది భారతీయ విద్యార్థులకు ఆందోళన కలిగించే వార్త వెలుగులోకి వచ్చింది. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విదేశీ విద్యార్థులు అమెరికాలో తాత్కాలికంగా ఉద్యోగం చేసేందుకు వీలు కల్పించే ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ూు) నిబంధనలను అత్యంత కఠినతరం చేసేందుకు డోనాల్డ్ ట్రంప్ యంత్రాంగం కసరత్తు చేస్తున్నట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం, యూఎస్ విశ్వవిద్యాలయాల నుండి డిగ్రీలు పూర్తి చేసిన విదేశీ విద్యార్థులు ఓపీటీ ద్వారా అమెరికాలోనే ఉద్యోగం చేయడానికి సిద్ధపడితే, వారిపై డాలర్ 1,00,000(లక్ష డాలర్ల ఓపీటీ ఫీజు) అంటే మన భారతీయ కరెన్సీలో దాదాపు రూ. 83 లక్షలకు పైగా భారీ ఫీజు విధించాలని భావిస్తున్నారు. ఈ మొత్తాన్ని నియామకం చేపట్టే కంపెనీలు లేదా విద్యార్థులే భరించాల్సి వస్తుందనే చర్చ నడుస్తోంది

**భారతీయ విద్యార్థులపై పడే ప్రభావం:**

సాధారణంగా ఎస్టీఈఎమ్ (ూజువీ -- సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్) కోర్సులు పూర్తి చేసిన అంతర్జాతీయ విద్యార్థులకు చదువు పూర్తయ్యాక 3 సంవత్సరాల వరకు ఓపీటీ కింద అమెరికాలో పనిచేసే అనుమతి లభిస్తుంది. కానీ, ఇప్పుడు ఇంత భారీ మొత్తంలో ఫీజు చెల్లించాల్సి వస్తే, అమెరికన్ కంపెనీలు విదేశీ ఫ్రెషర్లను ఉద్యోగాల్లోకి తీసుకోవడానికి అస్సలు ఆసక్తి చూపవు. అమెరికాలో ఉన్నత విద్య నభ్యసిస్తున్న విదేశీ విద్యార్థుల్లో భారతీయులే అత్యధిక సంఖ్యలో ఉన్నందున, ఈ నిర్ణయం మన దేశ విద్యార్థుల కెరీర్ కలలపై కోలుకోలేని దెబ్బ తీసే అవకాశం ఉంది. ఇప్పటికే విదేశీ విద్య కోసం భారీగా విద్యా రుణాలు తీసుకున్న భారతీయ విద్యార్థులకు చదువు పూర్తయిన వెంటనే ఉద్యోగం రాకపోతే ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తగులుతుంది.

**అమెరికా ఫస్ట్ అనే ట్రంప్ వ్యూహం:**

స్థానిక అమెరికన్ పౌరులకు ఉద్యోగ భద్రత కల్పించడం, స్వదేశీ వేతనాలను కాపాడటమే లక్ష్యంగా అమెరికా ఫస్ట్ నినాదంతో ట్రంప్ యంత్రాంగం ఈ నిర్ణయం వైపు అడుగులు వేస్తోంది. గతంలో హెచ్-1బి (ఎ-1దీ) వీసాలపై తెచ్చిన ఆంక్షలకు న్యాయస్థానాల్లో చిక్కులు ఎదురుకావడంతో, ఇప్పుడు ఓపీటీ మార్గాన్ని కఠినతరం చేయడం ద్వారా విదేశీ నిపుణుల చేరికను అడ్డుకోవాలని చూస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ అంశంపై ఇంకా తుది అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉన్నప్పటికీ, ఈ వార్తలు అంతర్జాతీయ విద్యార్థి లోకంలో, విదేశీ విద్యా రంగంలో తీవ్ర కలకలం రేపుతున్నాయి. రాబోయే రోజుల్లో అమెరికా ప్రభుత్వం దీనిపై ఎలాంటి స్పష్టత ఇస్తుందో వేచి చూడాలి. ఒకవేళ ఈ వి1,00,000 ఫీజు నిబంధన అమల్లోకి వస్తే, భారతీయ విద్యార్థులు ఉన్నత చదువుల కోసం అమెరికాను వదిలి కెనడా, బ్రిటన్, జర్మనీ లేదా ఆస్ట్రేలియా వైపు మొగ్గు చూపే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

తెలంగాణ పత్రిక




# మీ అకౌంట్ నుంచి ఒక్క రూపాయి కట్ అయినా ఫిర్యాదు చేయొచ్చు..

మీ అకౌంట్ నుంచి తప్పుగా ఒక్క రూపాయి కట్ అయినా మీరు ఆర్బీఐ ఫిర్యాదు చేయవచ్చు. ఈ మేరకు అంబుడ్స్‌మెన్ స్కీమ్‌ను ఆర్బీఐ తీసుకొచ్చింది. తొలుత బ్యాంకును సంప్రదించాలి. అక్కడ సమస్య పరిష్కారం కాకపోతే ఆర్బీఐను నేరుగా సంప్రదించవచ్చు. ఆన్‌లైన్‌లో కంప్లైంట్ దాఖలు చేయవచ్చు. బ్యాంక్ అకౌంట్ నుంచి పొరపాటుగా లేదా టెక్నికల్ సమస్యల వల్ల డబ్బులు కట్ అవ్వడం లాంటివి చోటుచేసుకుంటూ ఉంటాయి. ఆన్ లైన్ మోసాల్లో డబ్బులు పోగొట్టుకోవడం లేదా యూపీఐ నుంచి నగదు బదిలీ చేసేటప్పుడు మన అకౌంట్ నుంచి డబ్బులు కట్ అయినా రిసీవర్ ఖాతాలో పడకపోవడం, ఏటీఎం నుంచి డబ్బులు రాకపోయినా అకౌంట్ నుంచి కట్ అవ్వడం లాంటివి జరుగుతూ ఉంటాయి. అలాగే బ్యాంకులు అనవసర ఛార్జీలు విధిస్తూ ఉంటాయి. ఇలా మీ అకౌంట్ నుంచి మనీ కట్ అయితే ఫిర్యాదు చేయవచ్చుమీ అకౌంట్ నుంచి రూ.1 కట్ అయినా సరే ఫిర్యాదు చేయవచ్చు. ఈ మేరకు ఆర్బీఐ తాజాగా కీలక ప్రకటన చేసింది. మీ అకౌంట్ నుంచి రూ.10 లేదా రూ.10 వేలు.. ఇలా చిన్న మొత్తం, పెద్ద మొత్తంలో ఎంత కట్ అయినా సరే ఆర్బీఐకి ఫిర్యాదు చేయవచ్చు. ఆర్బీఐ అంబుడ్స్‌మెన్‌కు ఆన్‌లైన్‌లో కంప్లైంట్ చేయవచ్చు. చిన్న మొత్తం కాదా అని వదిలిపెట్టాల్సిన అవసరం లేదని ఆర్బీఐ చెబుతోందిముందుగా బ్యాంక్ అధికారులు, కస్టమర్ కేర్‌ను సంప్రదించాలి. వారికి రాతపూర్వకంగా లేదా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయాలి. బ్యాంక్ నుంచి 30 రోజుల్లోగా సమాధానం రాకపోయినా లేదా వాళ్లు ఇచ్చిన సమాధానంపై మీరు సంతృప్తిగా లేకపోయినా ఆర్బీఐ అంబుడ్స్‌మెన్‌కు ఫిర్యాదు చేయవచ్చు. ఇందుకోసం ఆర్బీఐ సీఎంఎస్ పోర్టల్‌లోకి వెళ్లి కంప్లైంట్ చేయాలి. ఉచితంగా ఖాతాదారులు ఫిర్యాదు చేయవచ్చు.అయితే ఫిర్యాదు చేసేవారు భారత పౌరులై ఉండాలి. దేశంలో రిజిస్టర్ అయిన కంపెనీలు కూడా ఫిర్యాదు చేయవచ్చు. కొన్నిసార్లు బ్యాంకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తాయి. బ్యాంకులు మీకు న్యాయం చేయకపోతే ఆర్బీఐను సంప్రదించవచ్చు. మీ ఫిర్యాదు ఆర్బీఐ అంబుడ్స్‌మెన్ పరిధిలోకి వచ్చే బ్యాంకింగ్ లోపమై ఉండాలి. మీరు ఫిర్యాదు చేస్తే ఆర్బీఐ తగిన న్యాయం అందిస్తుంది.చాలామంది రూ.10, రూ.100 కదా అని వదిలేస్తూ ఉంటారు. మీ కష్టార్జితం నుంచి ఒక్క రూపాయి కూడా పోగొట్టుకోవాల్సిన అవసరం లేదని ఆర్బీఐ చెబుతోంది రూ.10, రూ.10 వేలు అయినా తమ ముందు ఒక్కటేనని ఆర్బీఐ చెబుతోంది. అన్ని ఫిర్యాదులను ఒకేలా తీసుకుంటామని అంటోంది. అంబుడ్స్‌మెన్ సేవలను ప్రతీఒక్కరూ వినియోగించుకోవాలని చెబుతోంది.

## సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా విద్యార్థి మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం

మేడ్చల్, జూలై 31 తెలంగాణ పత్రిక

మేడ్చల్ జిల్లాలోని సీఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ లో 2026--2027 విద్యా సంవత్సరానికి సంబంధించిన స్టూడెంట్ కౌన్సిల్ ఇన్వెస్టిచర్ (ప్రమాణ స్వీకార) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన నూతన విద్యార్థి మండలి సభ్యులు ఈ సందర్భంగా తమ బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు. వారికి గుర్తింపు కార్డులు, హోదాకు ప్రతీకలైన గుర్తులను అందజేసి నాయకత్వ బాధ్యతలను అప్పగించారు. కార్యక్రమానికి సీఎంఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి అభినవ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత సేవాభావం, క్రమశిక్షణ, సమాజ సేవ వంటి విలువలను ఆచరిస్తూ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని ఆయన సూచించారు. కళాశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా నూతన విద్యార్థి మండలి సభ్యులు నిజాయితీ, అంకితభావం, క్రమశిక్షణ, ఉత్తమ విలువలను పాటిస్తూ విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించే స్ఫూర్తిదాయక వేదికగా నిలిచింది.



# బీడీ కార్మికుల పిల్లల స్కాలర్షిప్ దరఖాస్తులను 100% నమోదు కోసం బీడీ కార్మికులు అందరు కృషి చేయాలి

-రాపెల్లి శ్రీనివాస్ మజ్దూర్ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు

కామారెడ్డి , జూలై 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలో బీడీ ఆన్లైన్ స్కాలర్షిప్ దరఖాస్తులను. నమోదు అయ్యేవిధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాపల్లి శ్రీనివాస్ తెలిపారు బీడీ కంపెనీ యాజమాన్యం, కమిషన్ దారులు బీడీ కార్మిక సంఘ నాయకులు ప్రతి ఒక్కరు భాగస్వామ్యంతో బీడీ కార్మికుల పిల్లల స్కాలర్షిప్ ల నమోదు కార్యక్రమాన్ని 100% పూర్తి నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాల్సిన అవసరం ఉందనీ రాపల్లి శ్రీనివాస్ తెలిపారు లేబర్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అందిస్తున్న బీడీ కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్లను నమోదు కోసం ఆదాయ సర్టిఫికెట్,1,20,000 రూపాయల పరిమితిని తొలగించాలని హైదరాబాదులోని లేబర్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వెల్ఫేర్



కమిషనర్ గారికి గురువారం వినతి పత్రం సమర్పించారు శుక్రవారం రోజున బీడీ వెల్ఫేర్ హాస్పిటల్ డిస్పెన్సరీ నిజాంబాద్ జిల్లా కేంద్రంలోని బీడీ వెల్ఫేర్ హాస్పటల్లో డాక్టర్ మహేష్ బాబు కి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా రాపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ లేబర్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ బీడీల దావకానాల ద్వారా ప్రతి బీడీ కార్మికులకు కార్మికుడికి డిజిటల్ హెల్త్ కార్డు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు అన్ని రకాల మందులను కార్మికులకు అందుబాటులో ఉంచాలని అదేవిధంగా ప్రతి డిస్పెన్సరీలో మెడికల్ ఆఫీసర్ నర్స్ ఇతర సిబ్బందిలను నియామకం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ ద్వారా కోరారు టీబి క్యాన్సర్ గుండె జబ్బులు దీర్ఘకాలిక వ్యాధులకు అయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరించే విధంగా పథకాలను ప్రవేశపెట్టాలన్నారు సంచార వైద్యశాల ద్వారా గ్రామాలలోని బీడీ కార్మికులకు వైద్య పరీక్షలు ప్రారంభించాలని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలోని బీడీ కార్మికుల కోసం 500 పడకల హాస్పిటల్ ను మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను నిర్మాణం చేయాలని లేఖల ద్వారా కేంద్రం ప్రభుత్వాన్ని కోరారు ప్రస్తుతం ఇస్తున్న స్కాలర్షిప్లను పెంచే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని వెల్ఫేర్ కమిషనర్ కి డైరెక్టర్ జనరల్ లేబర్ న్యూఢిల్లీ గారికి నిజామాబాద్ డిస్పెన్సరీ ద్వారా వినతి పత్రాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో బీడీ కార్మికులు పాల్గొన్నారు

# భూముల రీ-సర్వేను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

-అన్ని మండలాల్లో రీ-సర్వే పనులను వేగవంతం చేయాలి
-సహకరించని లైసెన్స్ సర్వేయర్ల లైసెన్సులు రద్దు చేస్తాం
-రెగ్యులర్, లైసెన్స్ సర్వేయర్లతో సమీక్ష నిర్వహించిన అదనపు రెవెన్యూ కలెక్టర్ బి. శ్రీ రాములు

పెద్దపల్లి, ప్రతినిధి జూలై 31 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలో చేపడుతున్న భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, అన్ని మండలాల్లో సర్వే పనులను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని మండలాల్లో భూముల రీ-సర్వే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా చేపట్టి నిర్ణీత



గడువులో పూర్తి చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియలో నిబంధనలు, పారదర్శకతను కచ్చితంగా పాటిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు నిర్వహించాలని తెలిపారు.ప్రతి సర్వేయర్‌కు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, రీ-సర్వే పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.భూ రికార్డుల ఖచ్చితత్వం కోసం క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో పరిశీలన నిర్వహించాలన్నారు.భూముల రీ-సర్వే కార్యక్రమానికి సహకరించని లేదా నిర్లక్ష్యంగా వ్యవహరించే లైసెన్స్ సర్వేయర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే వారి లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు. రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు పరస్పర సమన్వయంతో పనిచేసి రీ-సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.జిల్లాలో రీ-సర్వే పనుల పురోగతి, మండలాల వారీగా చేపడుతున్న చర్యలు, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారంపై సమావేశంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, అదనపు సర్వేయర్ సోమేష్, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

-పట్టణ ప్రజలకు తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కార మరీ షో దిశగా అమృత్ స్కీమ్ 2.0 కీలక ప్రాజెక్టు

మిర్యాలగూడ ప్రతినిధి//జూలై 31:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ ప్రతి ఇంటికి 24గంటల పాటు నాణ్యమైన త్రాగునీటిని అందించే లక్ష్యంతో అమలు చేస్తున్న అమృత్ స్కీమ్ 2.0పనులను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని హౌసింగ్ బోర్డు ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ పనులను క్షుణ్ణంగా పరిశీలించి, నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్ ప్రతినిధులకు



ఆదేశాలు జారీ చేశారు. పట్టణ ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు శాశ్వతంగా తొలగించే దిశగా చేపడుతున్న అమృత్ స్కీమ్ 2.0 అత్యంత కీలకమైన ప్రాజెక్టు అని పేర్కొన్నారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా, నిర్దేశిత గడువులోపు



పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

-డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
-డ్రగ్స్ విక్రయం, అక్రమ రవాణాపై కఠిన నిఘా
-అనుమానాస్పద సమాచారం వెంటనే అధికారులకు తెలియజేయాలి
-జిల్లా స్థాయి నార్కోటిక్ కోఆర్డినేషన్ సెంటర్ (ఎన్‌సీఓఆర్డీ) సమావేశంలో అదనపు రెవెన్యూ కలెక్టర్ బి. శ్రీ రాములు

పెద్దపల్లి,ప్రతినిధి జూలై 31 ( తెలంగాణ పత్రిక )

మాదకద్రవ్యాల నియంత్రణ కోసం ప్రభుత్వం చేపడుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అలవర్చుకుంటూ మన చుట్టూ ఉన్న ఎవరూ మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు పేర్కొన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి నార్కోటిక్ కోఆర్డినేషన్ సెంటర్ (ఎన్‌సీఓఆర్డీ) సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ,యువత జీవితాలను మాదకద్రవ్యాల మహమ్మారి నాశనం చేస్తోందని, సరదా కోసం కూడా



ఎటువంటి మత్తు పదార్థాలు లేదా చెడు అలవాట్లకు అలవాటు పడవద్దని సూచించారు. ఒకసారి మాదకద్రవ్యాలకు బానిసైతే వ్యక్తిగత జీవితం, కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు.డ్రగ్స్ విక్రయం, కొనుగోలు, నిల్వ, అక్రమ రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీసు, ఎక్సైజ్, రెవెన్యూ తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యాసంస్థలు, హాస్టళ్లు, ప్రజా ప్రదేశాలు, రవాణా కేంద్రాల వద్ద తరచూ తనిఖీలు నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ



వహించాలని తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచే చర్యలు చేపట్టాలని సూచించారు.డ్రగ్స్ విక్రయం లేదా అక్రమ రవాణాకు సంబంధించిన ఎటువంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీసు శాఖ లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు.సమావేశంలో జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపడుతున్న చర్యలు, కేసుల నమోదు, అవగాహన కార్యక్రమాలు, వివిధ శాఖల సమన్వయంపై సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా పోలీసు శాఖ, ఎక్సైజ్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143